Bhavani Publication Trust
https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక

రిపోర్టర్లు కావలెను
అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన
ప్రజా టెలివిజన్
యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
సంప్రదించండి: 8309979541, 9494659622
మా యూట్యూబ్ చానల్‌ను సపోర్ట్ చేయండి 8309979541
ప్రజా టెలివిజన్ తాజా వార్తలు, అప్‌డేట్, లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

సంపుటి : 26 | సంచిక : 192 | హైదరాబాద్ | శుక్రవారం 05 జూన్ 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR



## కోర్టు ఉత్తర్వులను కాదని కూల్చివేతలు

### అనుమతులిచ్చిన అధికార్లపై చర్యల్లేవు

### హైడ్రాపై హైకోర్టులో పటేల్‌గూడ బాధితుల పిటిషన్

హైదరాబాద్, జూన్ 4 (ప్రజాతీర్పు): కోర్టు ఇచ్చిన యథాతథ స్థితి ఉత్తర్వులను కాదని హైడ్రా తమ ఇళ్లను కూల్చివేసిందని ఆరోపిస్తూ సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మండలం పటేల్‌గూడకు చెందిన తమ్మిశెట్టి శ్రీకాంత్ సహా మరో 28 మంది ఇళ్ల యజమానులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై ధర్మాసనం గురువారం విచారణ చేపట్టింది. పిటిషనర్ తరఫున న్యాయవాది ఆర్ చంద్రశేఖర్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ.. పటేల్‌గూడ సర్వే నెంబర్ 6లో 136 నుంచి 181 వరకు ఉన్న ప్లాట్లలో కొత్తగా కట్టుకున్న 28 ఇళ్లను హైడ్రా నిర్దయగా కూల్చేసిందని పేర్కొన్నారు. నాలా కన్వర్షన్‌కు అనుమతి ఇచ్చిన రెవెన్యూ అధికారులు, ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేసిన రిజిస్ట్రేషన్‌శాఖ అధికారులు, భవన నిర్మాణ అనుమతులిచ్చిన మున్సిపల్ అధికారులపై ఎందుకు చర్యలు తీసుకోరని ప్రశ్నించారు. వాదనలు విన్న ధర్మాసనం.. అనుమతులిచ్చిన

- మిగతా 2వ పేజీలో



## 6 నెలల్లో

# పాలమూరు నీరు

### నార్లాపూర్ నుంచి కర్వెన వరకు అందిస్తాం: సీఎం రేవంత్‌రెడ్డి

భూసేకరణ తర్వాతే ప్రాజెక్టుల నిర్మాణం పనులు

భూసేకరణ, పునరావాసానికే తొలుత నిధుల కేటాయింపు

యుద్ధప్రాతిపదికన భూసేకరణ పూర్తి చేయాల్సిన బాధ్యత కలెక్టర్లదే..

ప్రాజెక్టులకు నిధుల కొరత లేకుండా చూసుకుంటాం..

మంత్రులు.. ఎమ్మెల్యేలు అధికారులతో సమన్వయం చేసుకోవాలి..

మహబూబ్‌నగర్ జిల్లాలోని ప్రాజెక్టులపై సీఎం ఉన్నతస్థాయి సమీక్ష

తొలిరోజు ప్రాజెక్టుల సందర్శన.. నేడు జడ్చర్ల సమీపంలో బహిరంగసభ

జూన్ 04 (ప్రజాతీర్పు)

పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పెండింగ్ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ 6 నెలల్లో కర్వెన రిజర్వాయర్ వరకు నీరందించాలని చెప్పారు. దీంతోపాటు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని ఇతర సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి అవసరమైన భూసేకరణను

- మిగతా 2వ పేజీలో



## దీర్ఘకాలిక ఇంధన భాగస్వామ్యం

### భారత ప్రధాని నరేంద్ర మోదీ, వెనెజువెలా అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్స్ నిర్ణయం

న్యూఢిల్లీ: తమ పరస్పర అనుకూలతల ఆధారంగా దీర్ఘకాలిక ఇంధన భాగస్వామ్యాన్ని ఏర్పాటు చేసుకోవాలని భారత్, వెనెజువెలా దేశాలు నిర్ణయించుకున్నాయి. భారత ప్రధాని నరేంద్ర మోదీ, వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్స్ గురువారం ఢిల్లీలో సమావేశమయ్యారు. ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలపై విస్తృతంగా చర్చించారు. అరుదైన ఖనిజాలు, ఫార్మాస్యూటికల్స్, వ్యవసాయం, ఆటోమొబైల్స్ వంటి కీలక రంగాల్లో పరస్పర

- మిగతా 2వ పేజీలో



## ఆకాంక్షది మోదీ మార్కు వ్యవస్థీకృత హత్య

### నీట్ విద్యార్థి బలవన్మరణంపై ఎక్స్‌లో రాహుల్ ధ్వజం

న్యూఢిల్లీ: నీట్ అభ్యర్థిని బలవన్మరణంపై లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పదేపదే జరుగుతున్న ప్రతిష్టాత్మక పరీక్షల ప్రశ్నపత్రాల లీకేజీ ఉదంతాలతో విద్యార్థుల భవిష్యత్ కలలు చెదిరిపోతున్నాయని రాహుల్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. నీట్ ప్రశ్నపత్రాలు లీకేజీలు, నీట్ పరీక్ష నిర్వహణలో అసమర్థ వార్తలతో తీవ్రంగా కలతచెంది మధ్యప్రదేశ్‌లోని మౌగంజ్ జిల్లాకు చెందిన ఆకాంక్ష చతుర్వేది అనే అభ్యరి?థని నాగ్‌పూర్‌లో బలవన్మరణానికి పాల్పడినట్లు మీడియాలో వార్తలొచ్చాయి. ఆత్మహత్య ఘటనపై రాహుల్ గురువారం 'ఎక్స్' వేదికగా స్పందించారు. మోదీ సర్కార్‌పై నిప్పులు చెరిగారు. ఆకాంక్ష వైద్యవిద్య

- మిగతా 2వ పేజీలో

# తెలంగాణ నీళ్లు కర్ణాటకకు ధారాదత్తం



### 'మీట్ ది ప్రెస్'లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు

డీకే శివకుమార్ ప్రభుత్వానికి రేవంత్ సర్కార్ నజరానా

రాహుల్‌గాంధీ మెప్పు పొందేందుకే కోరకుంటకు నీటి సరఫరా

నీళ్లు, నిధులు, నియామకాల సాధనలో బీఆర్ఎస్, కాంగ్రెస్ వైఫల్యం

సెంటిమెంట్‌ను రెచ్చగొట్టి లబ్ధి పొందేందుకు 2 పార్టీల ప్రయత్నం

పవన్‌కల్యాణ్ మీటింగ్‌కు అనుమతి ఇచ్చి ఉంటే సరిపోయేదని వ్యాఖ్య

హైదరాబాద్: కొత్తగా ఏర్పడిన డీకే శివకుమార్ ప్రభుత్వానికి రేవంత్ సర్కార్ తెలంగాణ నీటి వాటా ధారాదత్తం చేసిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు ఆరోపించారు. కృష్ణా జలాల్లో కర్ణాటకకు అదనపు వాటా లేకపోయినా రాయచూర్ వద్ద నిర్మిస్తున్న కోరకుంట ప్రాజెక్టుకు నీటి సరఫరాకు అంగీకరిస్తూ తెలంగాణ ప్రభుత్వం సంతకం చేసిందన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ మెప్పు పొందేందుకే డీకే శివకుమార్ సీఎం కాగానే

- మిగతా 2వ పేజీలో

## రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఎబోలా అనుమానిత కేసు

### గాంధీ ఆసుపత్రికి తరలింపు

(ప్రజాతీర్పు ప్రతినిధి, రంగారెడ్డి జిల్లా)

హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం (ఆర్‌జీఐఏ)లో ఎబోలా వైరస్ అనుమానిత కేసు కలకలం రేపింది. సుడాన్ దేశానికి చెందిన మహమ్మద్ అనే వ్యక్తి వైద్య చికిత్స నిమిత్తం హైదరాబాద్ చేరుకోగా, గతంలో ఎబోలా వైరస్ సోకిన చరిత్ర (గత వైద్య చరిత్ర) ఉండటంతో పాటు విమానాశ్రయ స్క్రీనింగ్‌లో స్వల్ప జ్వరం గుర్తించిన అధికారులు అప్రమత్తమయ్యారు. దీంతో విమానాశ్రయ అధికారులు, రాష్ట్ర ఆరోగ్య శాఖ అత్యవసర విధానాన్ని అమలు చేసి అతడిని ఐసోలేషన్‌కు తరలించారు. సమాచారం ప్రకారం, గురువారం తెల్లవారుజామున హైదరాబాద్ చేరుకున్న సదరు ప్రయాణికుడు నగరంలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో మోకాలి శస్త్రచికిత్స కోసం వచ్చినట్లు తెలుస్తోంది. విమానాశ్రయంలో సాధారణ ఉష్ణోగ్రత పరీక్షల సందర్భంగా అతని శరీర ఉష్ణోగ్రత సుమారు 100 డిగ్రీలుగా నమోదవడంతో, అతని ప్రయాణ చరిత్ర, వైద్య రికార్డులను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. సుడాన్‌తో పాటు ఎబోలా ప్రభావిత ప్రాంతాలకు సంబంధిత ప్రయాణ వివరాలు ఉండటంతో అనుమానం వ్యక్తమైంది. ముందుజాగ్రత్త చర్యగా అధికారులు అతడిని హుటాహుటిన అంబులెన్స్‌లో సికింద్రాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు.




గాంధీ ఆసుపత్రిలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఐసోలేషన్ వార్డులో వైద్యుల పర్యవేక్షణలో ఉంచి పరీక్షలు నిర్వహిస్తున్నారు. రక్త నమూనాలను సేకరించి, నిర్ధారణ పరీక్షల కోసం జాతీయ వైరాలజీ సంస్థ, పూణేకు పంపినట్లు వైద్య వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం అతడి ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని, ఎబోలా లక్షణాలు స్పష్టంగా లేవని వైద్యులు పేర్కొంటున్నారు. ఇటీవల ఆఫ్రికన్ దేశాల్లో ఎబోలా వ్యాప్తి నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం ముందస్తు చర్యలు ఇప్పటికే చేపట్టింది. గాంధీ ఆసుపత్రిని ఎబోలా ప్రత్యేక చికిత్స కేంద్రంగా గుర్తించి ప్రత్యేక ఐసోలేషన్ గదులు, క్వారంటైన్ సదుపాయాలు ఏర్పాటు చేశారు. అలాగే శంషాబాద్ విమానాశ్రయంలో విదేశీ ప్రయాణికులపై ఉష్ణోగ్రత పరీక్షలు, ఆరోగ్య తనిఖీలు కట్టుదిట్టం చేశారు. ముఖ్యంగా ఉగాండా, డెమోక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, దక్షిణ సుడాన్ తదితర ప్రాంతాల నుంచి

- మిగతా 2వ పేజీలో



## ఇక వర్షాతిరేకం

### కేరళను తాకిన నైరుతి రుతుపవనాలు

### కేరళ, తమిళనాడు తీర ప్రాంతాల్లో మొదలైన వర్షాలు

న్యూఢిల్లీ: వేసవి ఎండల నుంచి ప్రజలకు ఉపశమనం కల్పిస్తూ నైరుతి రుతుపవనాలు కేరళను తాకినట్లు భారత వాతావరణ శాఖ(ఐఎండీ) గురువారం ప్రకటించింది. సాధారణంగా ఈ రుతుపవనాలు జూన్ 1వ తేదీ నాటికి కేరళలో ప్రవేశిస్తాయి. నైరుతి రుతుపవన కాలం(జూన్--సెపట?టంబర్) ప్రారంభమవుతుంది. ఈ ఏడాది కాస్త ఆలస్యంగా రుతుపవనాలు కేరళను తాకాయి. "నైరుతి రుతుపవనాలు నైరుతి, ఆగ్నేయ అరేబియా సముద్రంలోని

- మిగతా 2వ పేజీలో

## సీఎం బామ్మర్దిది రూ.15 వేల కోట్ల కుంభకోణం

### మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపణ

బొగ్గు స్కాం బయటపెట్టామని కక్ష

బాల్క సుమన్‌తో జైల్లో ములాఖత్



చంచల్‌గూడ: సీఎం రేవంత్‌రెడ్డి బామ్మర్ది సృజన్‌రెడ్డి రూ.15 వేల కోట్ల కుంభకోణానికి పాల్పడ్డాడని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. వివాదాస్పద వ్యాఖ్యల కేసులో జైల్లో ఉన్న మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను ఆయన గురువారం చంచల్‌గూడ జైల్లో ప్రత్యేక ములాఖత్‌లో కలిశారు. అనంతరం జైలు బయట మీడియాతో కేటీఆర్ మాట్లాడుతూ సింగరేణి బొగ్గు కుంభకోణం బయటపెట్టినందుకే బీఆర్ఎస్ నాయకులపై ప్రభుత్వం కక్షగట్టిందన్నారు. సోలార్ టెండర్ల అంశం, నైనీ బొగ్గు టెండర్ల అవకతవకలను మాజీమంత్రి హరీశ్‌రావు వెలుగులోకి తెచ్చారని చెప్పారు. సింగరేణిలో ఉద్యోగ నియామకాలపై విజిలెన్స్ విచారణ చేపిస్తామన్న భట్టి విక్రమార్క వ్యాఖ్యలతో కార్మికులు కలత చెందారన్నారు. కుంభకోణాలను కప్పిపుచ్చేందుకే సుమన్‌ను జైల్లో పెట్టారని చెప్పారు. బాంబులు పెట్టి సీఎం అధికారిక భవనం ప్రగతి భవన్‌ను లేపేస్తామని గతంలో రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను గుర్తు చేస్తూ ఆయనపై చర్యలు తీసుకోవాల్సిన అవసరముందన్నారు. కేంద్రమంత్రి బండి సంజయ్ కూడా పాతబస్తీలో సర్జికల్ స్ట్రైక్ చేస్తామన్నారని, అది కూడా శిక్షార్హమేనన్నారు. హరీశ్‌రావుపై పెట్రోల్ పోసి తగులబెడతానని మైనంపల్లి హనుమంతరావు చేసిన వ్యాఖ్యలు గుర్తు చేశురు. ఇతరులకో న్యాయం, బీఆర్ఎస్ పార్టీ నాయకులకో న్యాయం జరుగుతుందన్నారు. ఉద్యమ సమయంలో సుమన్‌పై 220 కేసులు పెట్టారని, ఇప్పుడు ఇంకా అక్రమ కేసులు పెట్టి రికార్డు బ్రేక్ చేసేలా ఉన్నారని చెప్పారు. తీయని 40 లక్షల మెట్రిక్ టన్నుల బొగ్గును తీసినట్టు అవకతవకలకు పాల్పడి రూ.1,600 కోట్ల

- మిగతా 2వ పేజీలో

# దీర్ఘకాలిక ఇంధన భాగస్వామ్యం

(మొదటి పేజీ తరువాయి)

సహకారాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని నిర్ణయానికి వచ్చారు. ఐదు రోజుల భారత పర్యటన కోసం డెల్సీ రోడ్రిగ్స్ బుధవారం ఢిల్లీకి చేరుకున్నారు. భారత్‌తో ద్వైపాక్షిక సహకారాన్ని పెంపొందించుకోవడమే లక్ష్యంగా పర్యటన ఆరంభించారు. పశి?చమ ఆసియా సంక్షోభం కారణంగా ఇంధన సరఫరాకు అంతరాయం ఏర్పడిన నేపథ్యంలో ముడి చమురు సేకరణను వైవిధ్యపరచాలని భారత్ భావిస్తోంది. ఈ తరుణంలో చమురు సంపన్న వెనెజువెలా అధ్యక్షురాలు భారత్‌లో అడుగుపెట్టడం విశేషం. వెనెజువెలా నుంచి ముడి చమురు కొనుగోళ్లు ఇప్పటికే ఊపందుకున్నాయి. భారత ఆర్థిక వ్యవస్థ పరిమాణం, రాబోయే రోజుల్లో ఇంధన మార్కెట్‌లో స్థిరమైన కొనుగోలుదారుగా ఉండడం వంటి కారణాలతో భారత్‌ను ప్రాధాన్యత కలిగిన ఇంధన భాగస్వామిగా పరిగణిస్తున్నామని డెల్సీ రోడ్రిగ్స్ వెల్లడించారు. ఈ ఇంధన సంబంధాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడానికి ఆసక్తిగా ఎదురు చూస్తున్నామని ప్రధాని మోదీ బదులిచ్చారు. ఇరువురు నేతల మధ్య ప్రధానంగా ఇంధన భాగస్వామ్యం ఏర్పాటుపైనే చర్చ జరిగినట్లు సమాచారం.

# ఆకాంక్షది మోదీ మార్కు వ్యవస్థీకృత హత్య

(మొదటి పేజీ తరువాయి)

పూర్తిచేసి డాక్టర్‌గా రాణించి, సమాజానికి సేవ చేయాలని ఎంతో ఆశపడింది. ఆమె తండ్రి ఓ సాధారణ రైతు. కుమార్తె కలను నిజం చేయడానికి కిసాన్ క్రెడిట్ కార్డ్ ద్వారా రూ.3,00,000 అప్పు తీసుకున్నారు. నాగ్‌పూర్‌లో ఆమె కోచింగ్ క్లాస్‌లకు వెళ్లడానికి వీలుగా తండ్రి వంటమనిషిగా ఉద్యోగం చేశారు. ఓ తండ్రిగా ఆయన చేయగలిగినదంతా చేశారు, కానీ నీట్ పేపర్ లీక్ కారణంగా పరీక్ష రద్దయింది. దానిని తట్టుకోలేక ఆకాంక్ష బలవన్మరణానికి పాల్పడింది. ఆకాంక్ష మరణం కేవలం బలవన్మరణం కాదు. అది ప్రధాని మోదీ హయాంలో అవినీతి, చిన్నాభిన్నమైన విద్యావ్యవస్థ ఇచ్చిన బహుమతి. ఇక ధర్మేంద్ర ప్రధాన్. ఆయన ఇప్పటికీ అదే కుర?చలో ఉన్నారు. అవే పాత కమిటీలు, బదిలీలు, విచారణలు. సంస్కరణలు లేవు. న్యాయమూ లేదు. మోదీజీ.. అధికార పీఠం శాశ్వతం కాదు. అది వస్తుంటుంది, పోతుంటుంది"అని రాహుల్ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు.

# సీఎం బామ్మర్దిది రూ.15 వేల కోట్ల కుంభకోణం

(మొదటి పేజీ తరువాయి)

గోల్‌మాల్‌కు తెరలేపారన్నారు. కేటీఆర్ వెంట ఎమ్మెల్యేలు శ్రీనివాస్‌యాదవ్, సుధీర్‌రెడ్డి ఉన్నారు.

**పాతబస్తీలో సందడి చేసిన కేటీఆర్..**

చార్మినార్ (హైదరాబాద్): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ గురువారం పాతబస్తీలో పర్యటించారు. చంచల్‌గూడ జైల్లో తమ పార్టీ నాయకుడు బాల్క సుమన్‌ను పరామర్శించిన అనంతరం ఆయన నేరుగా చార్మినార్ వద్దకు చేరుకున్నారు. బీఆర్ఎస్ నాయకుడు అలీ మస్కతీ తదితరులతో కలిసి అక్కడి నిమ్రా కేఫ్‌లో ఉస్మానియా బిస్కెట్లు తిని ఇరానీ చాయ్ తాగారు. తర్వాత ఆయన చార్మినార్ వద్ద పర్యాటకులతో కాసేపు ముచ్చటించారు. అనంతరం కార్యకర్తలు, నాయకులతో కలిసి గ్రూప్ ఫొటో దిగారు. ఈ సందర్భంగా కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. 'హైదరాబాద్ పాతబస్తీకి వెళ్లినప్పుడు అక్కడి ఇరానీ చాయ్ తాగకపోతే ఆ పర్యటనకు సంపూర్ణత్వమే ఉండదు. చార్మినార్ పక్కనే ఉన్న నిమ్రా కేఫ్‌ను సందర్శించి, ఉస్మానియా బిస్కెట్లు, ఇరానీ చాయ్‌ని ఆస్వాదించాను'అని పేర్కొన్నారు. తమకు ఎంతో ఆప్యాయంగా ఆతిథ్యం ఇచ్చినందుకు కేఫ్ సిబ్బందికి కేటీఆర్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# ఇక వర్షాతిరేకం

(మొదటి పేజీ తరువాయి)

మిగిలిన ప్రాంతాల్లోకి విస్తరిస్తున్నాయి. పశ్చిమ మధ్య, తూర్పు మధ్య అరేబియా సముద్రంలోని కొన్ని భాగాలు, మొత్తం లక్షద?వప్ దీవులు, కేరళ, మాహే, కర్ణాటక, తమిళనాడులోని కొన్ని భాగాలు, కొమరిన్ ప్రాంతంలోని మిగిలిన భాగాలు, ఆగ్నేయ బంగాళాఖాతం, నైరుతి, పశ్చిమ మధ్య, తూర్పు మధ్య, ఈశాన్య బంగాళాఖాతంలోని మరికొన్ని భాగాల్లోకి విస్తరిస్తున్నాయి"అని ఐఎండీ వెల్లడించింది. మే 26న కేరళలో రుతుపవనాలు ప్రారంభమవుతాయని వాతావరణ శాఖ గతంలో అంచనా వేసింది. అయితే, ఎల్‌నినో ప్రభావంతో రుతుపవనాల రాక ఆలస్యమైంది. వీటి ప్రభావంతో కేరళ, తమిళనాడు తీర ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి. రానున్న కొన్ని రోజుల్లో భారీ వర్షాలు కురుస్తాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ సూచించింది. రుతుపవనాలు మరో వారం రోజుల్లోగా పొరుగు రాష్ట్రాల్లోకి ప్రవేశించే సూచనలు కనిపిస్తున్నాయి.

# రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఎబోలా అనుమానిత కేసు

(మొదటి పేజీ తరువాయి)

వచ్చే ప్రయాణికులపై ప్రత్యేక నిఘా కొనసాగుతోంది. అయితే ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆరోగ్య శాఖ స్పష్టం చేస్తోంది. ప్రస్తుతం ఇది అనుమానిత కేసు మాత్రమేనని, పరీక్షల ఫలితాలు వచ్చే వరకు ముందుజాగ్రత్త చర్యలలో భాగంగానే ఐసోలేషన్‌లో ఉంచినట్లు అధికారులు తెలిపారు. కేంద్ర ఆరోగ్య శాఖ కూడా దేశంలో ఇప్పటివరకు ఒక్క ఎబోలా పాజిటివ్ కేసు కూడా నమోదుకాలేదని స్పష్టం చేస్తూ, ప్రభావిత దేశాల నుంచి వచ్చిన వారు 21 రోజుల పాటు ఆరోగ్య పరిస్థితిని గమనించాలని సూచించింది.

# కోర్టు ఉత్తర్వులను కాదని కూల్చివేతలు

(మొదటి పేజీ తరువాయి)



అధికారులపై ఏమైనా చర్యలు తీసుకున్నారా? అని ప్రశ్నించగా ప్రభుత్వ న్యాయవాది సమాధానమిస్తూ తప్పుడు వివరాలతో అనుమతులు పొందారని పేర్కొన్నారు. ఆ మేరకు ఈ పిటిషన్‌లో కౌంటర్ దాఖలు చేయాలని పేర్కొంటూ రెవెన్యూశాఖ ముఖ్యకార్యదర్శి, సంగారెడ్డి కలెక్టర్, అమీన్‌పూర్ మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్, హైడ్రాలకు హైకోర్టు ఆదేశాలు జారీచేసింది. తదుపరి విచారణ జూన్ 15కు వాయిదాపడింది.

**ఎన్‌వీఎన్ కన్‌స్ట్రక్షన్ భూమిలో జోక్యం చేసుకోవడం లేదు: హైడ్రా**

కూకట్‌పల్లిలోని సర్వే నం.1003 నుంచి 1006 వరకు 13.17 ఎకరాల్లో ఎన్‌వీఎన్ కన్‌స్ట్రక్షన్‌కు చెందిన భూమిలో జోక్యం చేసుకోవడం లేదని గురువారం ప్రభుత్వం, హైడ్రా న్యాయవాదులు హైకోర్టుకు తెలియజేశారు. 2008లోనే రెగ్యులరైజేషన్ చేసి.. ప్రభుత్వమే పంచనామా చేసి పొజిషన్ అప్పగించిన ఆ భూమి ఏదులకుంటకు చెందినదని పేర్కొంటూ హైడ్రా కూల్చివేతలు చేపట్టింది. దీనిపై ఇటీవల హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. దాంతో ప్రభుత్వ న్యాయవాదులు హైకోర్టుకు వివరణ ఇచ్చారు.

# 6 నెలల్లో పాలమూరు నీరు

(మొదటి పేజీ తరువాయి)

సత్వరంగా పూర్తి చేసేందుకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు స్పష్టంచేశారు. ప్రధాన భూసేకరణను వేగవంతం చేయాలని, ఈ బాధ్యతను కలెక్టర్లు తీసుకోవాలని సూచించారు. భూసేకరణ పూర్తయిన తర్వాతే ప్రాజెక్టుల నిర్మాణ పనులను చేపట్టనున్నట్లు చెప్పారు. గురువారం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టుల సందర్శనలో భాగంగా నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం సోమశిలలోని మృగవాణి రిసార్ట్‌లో అధికారులతో రేవంత్ సమీక్ష సమావేశం నిర్వహించారు. మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ఉమ్మడి జిల్లాలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. పాలమూరు ఎత్తిపోతల పథకం కింద పెండింగ్‌లో ఉన్న భూసేకరణ పనులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి వేగంగా పూర్తిచేయాలని సీఎం చెప్పారు. నార్లాపూర్, ఏదుల, కరివెన రిజర్వాయర్ల నిర్మాణం పూర్తికాగా, వీటి లింకేజీకి సంబంధించి పెండింగ్ పనులను పూర్తిచేయాలన్నారు. వీటికి నిధుల కొరత లేకుండా ప్రభుత్వం చూసుకుంటుందని చెప్పారు. నెలవారీగా ప్రాజెక్టు పనులను పూర్తిచేసేందుకు అవసరమైన నిధుల వివరాలను ప్రభుత్వానికి సమర్పించాలని అధికారులను ఆదేశించారు. తక్కువ నిధులతో పూర్తయ్యే పనులను వేగంగా పూర్తిచేయాలన్నారు. ఆరు నెలల్లోగా కరివెన రిజర్వాయర్ వరకు నీళ్లు అందించే లక్ష్యంగా పనులు వేగవంతం చేయాలని చెప్పారు. మరో 15 రోజుల తర్వాత ప్రాజెక్టు పనుల పురోగతిపై సమీక్షిస్తానన్నారు. ఎప్పటికప్పుడు ఇంజినీరింగ్ అధికారులు సంబంధిత మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమన్వయం చేసుకోవాలని సూచించారు.

**తొలి రోజు చకచకా..**

ఉమ్మడి పాలమూరు జిల్లాలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన తొలి రోజు గురువారం చకచకా సాగింది. కర్ణాటక రాష్ట్ర చిన్న నీటి పారుదల శాఖ మంత్రి బోసురాజు, రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులతో కలిసి పలు ప్రాజెక్టులను సందర్శించారు. కొడంగల్-- నారాయణపేట-- మక్తల్ ఎత్తిపోతలు, గుడ్డెందొడ్డి పంప్‌హౌస్ పనుల ప్రగతిపై స్వయంగా ఆరా తీశారు. కోయిల్‌సాగర్, కృష్ణా, భీమా నదులపై రోడ్ కం బరాజ్‌ల ప్రతిపాదిత స్థలం, జూరాల డ్యామ్‌ను ఏరియల్ వ్యూ ద్వారా పరిశీలించారు. రాత్రి 10 గంటల వరకు సమీక్ష నిర్వహించిన అనంతరం సోమశిలలోని మృగవాణి రిసార్ట్‌లో రేవంత్‌రెడ్డి బస చేశారు. శుక్రవారం పాలమూరు-- రంగారెడ్డి ఎత్తిపోతలు, ఎంజీకేఎల్ఐలో భాగమైన పలు రిజర్వాయర్లు, పంప్‌హౌస్ పనులను పరిశీలించనున్నారు. సాయంత్రం మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల సమీపంలోని గంగాపూర్ రోడ్‌లో ఉన్న మైదానంలో నిర్వహించే బహిరంగ సభలో ప్రజలనుద్దేశించి మాట్లాడనున్నారు.

**హామీల అమలుకు కట్టుబడి...**

మక్తల్-- నారాయణపేట-- కొడంగల్ ఎత్తిపోతల పథకం పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యత ఇస్తూనే నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని సీఎం రేవంత్ అధికారులను ఆదేశించారు. రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని, నీటిపారుదల రంగాన్ని మరింత బలోపేతం చేసి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు చర్యలు కొనసాగుతాయని పేర్కొన్నారు. పాలమూరు-- రంగారెడ్డి ప్రాజెక్టు ప్యాకేజీల వారీగా పురోగతిపై రేవంత్‌రెడ్డి ఒక్కో ప్యాకేజీలో పెండింగ్ పనులకు గత కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. నార్లాపూర్ రిజర్వాయర్ పనులు నూరు శాతం పూర్తికాగా, ఏదుల రిజర్వాయర్ పనులు 95 శాతం పూర్తయ్యాయని అధికారులు వెల్లడించారు. వట్టెం రిజర్వాయర్ కట్ట పనులు పూర్తికాగా, ప్రస్తుతం కాంక్రీట్, రివిట్‌మెంట్ పనులు కొనసాగుతున్నాయన్నారు. గడువులోగా పనులు పూర్తిచేసేందుకు అవసరమైన నిధుల అంచనాలను త్వరగా అందించాలని అధికారులను ఆదేశించారు.

**కీలకమైన కాల్వల నిర్మాణంపై...**

గరిష్ట ప్రయోజనాల కోసం కీలకమైన కాల్వల నిర్మాణం పైనే అందుబాటులో ఉన్న వనరులను ఉపయోగించాలని సీఎం ఆదేశించినట్టు మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి చెప్పారు. నిధుల అవసరాలు, కాలపరిమితులతో కూడిన వాస్తవిక గడువులను సిద్ధం చేయాలని ఇంజనీర్లను ఆదేశించారన్నారు. కోర్టు కేసుల్లో ఉన్నవి, పనులపై స్టే విధించిన వాటి విషయంలో క్రియాశీలకంగా పనిచేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న భూసేకరణ, ఆర్అండ్ఆర్ పనులను మొదటి ప్రాధాన్యతగా భావించి వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు.

# పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు

## దక్షిణ లెబనాన్‌పై ఇజ్రాయెల్ డ్రోన్ దాడి.. ఒకరు మృతి

## 20కి పైగా హిజ్బుల్లా సైనిక, ఆయుధ స్థావరాలు ధ్వంసం

బీరుట్, జూన్ 4: పశ్చిమాసియాలో మళ్లీ యుద్ధ ఉద్రిక్తతలు ఒక్కసారిగా పెరిగాయి. దక్షిణ లెబనాన్‌పై ఇజ్రాయెల్ జరిపిన డ్రోన్ దాడిలో ఒకరు మరణించారు. 20కి పైగా హిజ్బుల్లా సైనిక స్థావరాలను, ఆయుధ డిపోలను ధ్వంసం చేశామని ఐడీఎఫ్ వెల్ల డించింది. అమెరికా ప్రతిపాదనలతో ఇజ్రా యెల్ లెబనాన్ దేశాల మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందాన్ని హిజ్బుల్లా తిరస్కరించిన కొన్ని గంటల్లోనే ఈ దాడి జరిగింది అమెరికా మధ్యవర్తిత్వంతో ఇజ్రా యెల్, లెబనాన్ దేశాల మధ్య కుదిరిన తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందానికి కొన్ని గంటల్లోనే గండిపడింది. దక్షిణ లెబ నాన్ ప్రాంతంలో ఇజ్రాయెల్ సైన్యం జరిపి న డ్రోన్ దాడిలో ఒకరు ప్రాణాలు కోల్పో యారు. ఈ విషయాన్ని లెబనాన్ అధికారిక మీడియా గురువారం ధ్రువీకరించింది. ఇజ్రాయెల్ వైమానిక దళం దక్షిణ లెబనాన్ లోని టైర్, అల్-మన్సూరి, బేట్ యాహూన్, బెకా వ్యాలీలోని లబాయా ప్రాంతాలపై గురువారం ఈ వినాశకర దాడులు చేసింది. హిజ్బుల్లాకు చెందిన 20కి పైగా సైనిక స్థావరాలను, ఆయుధ డిపోలను తాము ధ్వంసం చేసినట్లు ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ (ఐడీఎఫ్) ప్రకటించింది. అమెరికా మద్దతుతో కుదిరిన ఈ శాంతి ఒప్పందాన్ని ఇరాన్ మద్దతు ఉన్న హిజ్బుల్లా గ్రూప్ గురువారం పూర్తిగా తిరస్కరించింది. లెబనా న్ భూభాగం నుంచి ఇజ్రాయెల్ సైన్యం పూర్తిగా వెనక్కి వెళ్తేనే తాము ఏ ఒప్పం దాన్నయినా ఒప్పుకుంటామని హిజ్బుల్లా స్పష్టం చేసింది. ఈ మేరకు తమ నిర్ణయాన్ని లెబనాన్ అధ్యక్షుడు జోసెఫ్ ఔన్‌కు అధి కారికంగా తెలియజేసింది. యుద్ధం వల్ల నష్ట పోయిన తమ ప్రజలకు పునరావాసం కల్పించి, ఖైదీలను విడుదల చేస్తేనే తాము వెనక్కి తగ్గుతామని పేర్కొంది. తాము ఈ చర్చల్లో భాగస్వాములం కాదని హిజ్బుల్లా ప్రకటిం చింది. మరోపక్క ఈ అంతర్జాతీయ సంక్షోభం నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డోనాల్ ట్రంప్‌నకు సొంత దేశంలో గట్టి ఎదురుదెబ్బ తగిలింది.

# తెలంగాణ నీళ్లు కర్ణాటకకు ధారాదత్తం

(మొదటి పేజీ తరువాయి)

రేవంత్ ఈ బహుమతినిచ్చారని విమర్శించారు. బీజేపీ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి అధికారంలోకి వచ్చే వాతావరణం ఏర్పడడంతో..మళ్లీ తెలంగాణ సెంటిమెంట్‌ను రెచ్చగొట్టి రాజకీయ ప్రయోజనం పొందేందుకు బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రయత్నిస్తున్నాయని అన్నారు. తెలంగాణ ప్రధాన లక్ష్యాలైన నీళ్లు, నిధులు, నియామకాల సాధనలో బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు ఘోర వైఫల్యం చెందాయని ధ్వజమెత్తారు. అభివృద్ధిపై కేటీఆర్ సవాల్‌ను స్వీకరిస్తున్నానని, రెండు బీజేపీ పాలిత రాష్ట్రాల్లో పర్యటించి వచ్చి మాట్లాడదామా? అని అన్నారు. గురువారం హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో '12 ఏళ్ల తెలంగాణ: ఆకాంక్షల సాధన-- భవిష్యత్ ప్రయాణం'పై నిర్వహించిన 'మీట్ ద ప్రెస్'కార్యక్రమంలో రాంచందర్‌రావు పాల్గొన్నారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎస్.విజయ్‌కుమార్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రమేశ్ నేతృత్వంలో సీనియర్ జర్నలిస్ట్ ఉమా సుదీర్ ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా వ్యవహరించగా.. రామచందర్‌రావు మాట్లాడారు. ముఖ్యాంశాలు ఆయన మాటల్లోనే..

**దీర్ఘకాలిక ప్రణాళిక లేకపోవడం వల్లే..**

కృష్ణా, గోదావరి జలాల వినియోగంలో గత, ప్రస్తుత ప్రభుత్వాలకు స్పష్టమైన పాలసీ లేకుండా పోయింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై బీఆర్ఎస్ సర్కార్ రూ.1.30 లక్షల కోట్లకు పైగా ఖర్చు చేసినా ప్రయోజనం దక్కలేదు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ తుమ్మిడిహెట్టి దగ్గర ప్రాణహిత--చేవెళ్ల ప్రాజెక్టు అంటూ ప్రకటనలు చేస్తోంది. తాగు, సాగునీటిపై దీర్ఘకాలిక ప్రణాళిక లేకపోవడం వల్లే మన నీళ్లు ఇతర రాష్ట్రాలకు మళ్లుతున్నాయి.గతంలో బీఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్‌కు అవకాశమిచ్చిన ప్రజలు ఈసారి కచ్చితంగా బీజేపీకి అధికారం కట్టబెట్టాలనే ఆలోచనలో ఉన్నారు. ఈ నేపథ్యంలోనే కేంద్ర ప్రభుత్వం, బీజేపీ లక్ష్యంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ వ్యతిరేక ప్రచారం ముమ్మరం చేస్తున్నాయి. వచ్చే ఎన్నికల్లో బీజేపీ కేవలం హిందూ సమాజం అంశాన్నే ఎజెండాగా తీసుకోదు. అభివృద్ధి, సుపరిపాలన, ప్రజా సంక్షేమమే మా ప్రధాన ఎజెండా. గతంలో ఒక్క వార్డులో కూడా గెలవని త్రిపురలో ఇంకా హర్యానా, అస్సాంలలో మూడేసి సార్లు, ఒరిస్సా, పశ్చిమ బెంగాల్‌లలో గెలిచిన బీజేపీ తెలంగాణలోనూ గెలిచి డబుల్ ఇంజిన్ సర్కార్‌ను ఏర్పాటు చేస్తుంది. తెలంగాణ సాధనలో బీజేపీ చరిత్రాత్మకమైన పాత్రను పోషిస్తే, బీఆర్ఎస్, కాంగ్రెస్ సెంటిమెంట్ డ్రామాలు ఆడుతున్నాయి. ఢిల్లీ స్థాయిలో తెలంగాణ బిల్లు రూపకల్పన, సవరణల ప్రక్రియలో నేను ప్రత్యక్షంగా భాగస్వామినయ్యా.

**పార్టీ నేతల మధ్య విభేదాల్లేవు..**

అధికారంలోకి వచ్చాక హైదరాబాద్ శివార్లలోని రామోజీ ఫిల్మ్‌సిటీని లక్ష నాగళ్లు పెట్టి దున్నిస్తామని చెప్పి, ఆ తర్వాత తెలంగాణ వ్యతిరేకులను బీఆర్ఎస్‌లో చేర్చుకుని ఎమ్మెల్యే, మంత్రి పదవులు ఇచ్చారు. తెలంగాణ ఏర్పాటును వ్యతిరేకించిన ఎంఐఎంతో, సీపీఎం పార్టీలతో బీఆర్ఎస్ ఎన్నికల్లో ఎందుకు పొత్తు పెట్టుకుంది? రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై స్వయంగా ప్రభుత్వమే ఆందోళన వ్యక్తం చేయాల్సి రావడం దురదృష్టకరం. బీజేపీ నేతలు బండి సంజయ్, ఈటల రాజేందర్, అర్వింద్ ధర్మపురి సహా ఎవరి మధ్య ఎలాంటి విభేదాలు లేవు. సోషల్ మీడియాలో 'కాక్రోచ్ జనతా పార్టీ' లాంటి దు?రప్పచారాల వెనుక అర్బన్ నక్సల్స్ శక్తులు పనిచేస్తున్నాయి. ఏపీ, తెలంగాణలోని రాజకీయ విధానాలు, అంశాలు, రాజకీయ ఎజెండా వేర్వేరుగా ఉంటాయి. వచ్చే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేయాలని బీజేపీ భావిస్తోంది. అయితే ఎన్నికల విధానాలు, పొత్తులు వంటివి జాతీయ పార్టీ నిర్ణయిస్తుంది. హైదరాబాద్‌లో ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ సభకు అనుమతినిస్తే సరిపోయేది. ఎలాంటి వివాదానికి ఆస్కారం ఉండేది కాదు. హైదరాబాద్‌లో ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ ఇళ్లకు ప్రధాని మోదీ వెళ్లినప్పటి నుంచి రాజకీయ ప్రత్యర్థుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి.








# అమీర్‌పేట షాపింగ్ కాంప్లెక్స్‌లో అగ్నిప్రమాదం

## మొదటి అంతస్తులో షార్ట్ సర్క్యూట్

## క్షణాల్లో పాకిన మంటలు, దట్టమైన పొగలు

## కాలిపోయిన దుస్తులు, హెల్మెట్ షాపులు

## పాక్షికంగా దెబ్బతిన్న మరో 5 దుకాణాలు

## 3గంటలు శ్రమించిన అగ్నిమాపక సిబ్బంది

బంజారాహిల్స్/హైదరాబాద్ సిటీ, జూన్ 4: అమీర్‌పేటలో ప్రధాన రహదారికి సమీపంలోని షాపింగ్ కాంప్లెక్స్‌లో భారీ అగ్నిప్రమాదం జరిగింది. మైత్రీవనం ఎదురుగా ఉన్న కాంప్లెక్స్‌లోని హెల్మెట్ షోరూం సమీపంలో పొగలు రావడం గమనించిన సిబ్బంది పరుగులు తీశారు. క్షణాల్లో మంటలు షోరూంతో పాటు పైఅంతస్తులోని కేఎ?సఆర్ ఫ్యాషన్స్ దుకాణానికి పాకాయి. కొద్ది సేపటికి వరకు ఏం జరుగుతుందో తెలియక ఆందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని సహాయ చర్యలకు ఉపక్రమించారు. అయితే మంటలు ఎగసిపడుతుండటంతో లోపలికి వెళ్లలేకపోయారు. చివరకు రోబో పంప్ సాయంతో వేగంగా నీటిని చిమ్మడంతో క్రమంగా మంటలు అదుపులోకి వచ్చాయి. ఆరు ఫైరింజన్లతో సుమారు 3 గంటల పాటు అగ్నిమాపక సిబ్బంది శ్రమించారు. ఘటనలో కోట్ల రూపాయల నష్టం వాటిల్లి ఉంటుందని అంచనా వేస్తున్నారు. మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

**భారీగా ట్రాఫిక్ జాం**

దట్టమైన పొగ, మంటలు ఎగిసి పడటంతో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ట్రాఫిక్ పోలీసులు ఎర్రగడ్డ నుంచి వస్తున్న వాహనాలను ఎస్ఆర్ నగర్ చౌరస్తా, వెంగళరావు నగర్, బల్కంపేట మీదుగా మళ్లించారు. పంజాగుట్ట నుంచి వస్తున్న వాహనాలను శ్రీనగర్ కాలనీ, యూస్న?ఫగూడ వైపు మళ్లించారు. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్‌యాదవ్, మాజీ మంత్రి తలసాని ఘటనా స్థలాన్ని పరిశీలించారు. అగ్నిప్రమాద ఘటనను సెల్‌ఫోన్లలో వీడియో తీసేందుకు స్థానికులు పోటీపడ్డారు. ఓ దశలో అగ్నిమాపక సిబ్బందికి కూడా అడ్డుగా మారారు.

**మెట్రో రైలుకు నష్టం జరగలేదు**

అగ్నిప్రమాద ఘటనలో మెట్రో రైలు వ్యవస్థకు ఎలాంటి నష్టం జరగలేదని హెచ్ఎంఆర్ఎల్ ఎండీ సర్ఫరాజ్ అహ్మద్ స్పష్టం చేశారు. దట్టమైన పొగ కారణంగా కొంత అసౌకర్యం కలిగినా, మెట్రో రైలు కార్యకలాపాలపై ఎలాంటి ప్రభావం పడలేదన్నారు. మెట్రో స్తంభాలపై అమర్చిన ప్రకటనల బోర్డుల వినైల్ షీట్లపై మాత్రమే అగ్నిప్రమాదం ప్రభావం ఉందని ఆయన వివరించారు. మెట్రో ట్రాక్‌కు 20 అడుగుల దూరంలోనే ఘటన జరగడం, పెద్ద ఎత్తున మంటలు, దట్టమైన పొగ రావడంతో మెట్రో ప్రయాణికులు ఆందోళనకు గురయ్యారు. ఎట్టకేలకు మంటలు ఆర్పడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు.



## మాజీ శాసనసభ్యులు నారాయణరావు పటేల్ సన్మానం

**(కపిల్ వాగ్మారే సిఆర్ కే, ప్రజా తీర్పు భైంసా) జూన్ 4**

నిర్మల్ జిల్లా కుబీర్ మండలం లోని బెల్గాంతాండ నంబర్ 1 గ్రామంలో.20 సంవత్సరాల క్రితంచేసినటువంటి.అభివృద్ధి పనులను.గుర్తుచేసుకుంటూ. మీలాంటి నాయకుడు. మరెవ్వరూ లేరు.మీరు చేసిన.అభివృద్ధి పనులు తప్పితే, ఇంతవరకు. ఎటువంటి పనులు జరగలేదని.బెల్గాం తండా గ్రామస్తులు చెప్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మాజీ శాసనసభ్యులుగౌరవనీయులు నారాయణరావు పటేల్‌కు, శాలువతో సన్మానించి. సీట్లు తినిపించారు. మా గ్రామానికి.మరో కొన్ని ఇందిరమ్మ ఇండ్లు.మరియు. సీసీ రోడ్లు,విద్యుత్ సమస్యలు కూడాఉన్నాయని,గ్రామస్తులు తెలియజేశారు.తప్పకుండా మీ సమస్యలన్నీ పరిష్కారం అయ్యే విధంగాచూస్తానని.హామీ ఇచ్చారు.కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మాజీశాసనసభ్యులు బోస్లేనారాయణరావు పటేల్, కాంగ్రెస్ పార్టీ నిర్మల్ జిల్లా జనరల్ సెక్రటరీ,బంకబాబు,వారు చెప్పిన సమస్యలను.అదేవిధంగా చూడాలని చెప్పారుతప్పకుండా అన్ని విధాల.అభివృద్ధి జరిగే విధంగాచూస్తామని హామీ ఇచ్చారు.20 సంవత్సరాల క్రితం.తనతో పనిచేసిన కార్యకర్తలను, గుర్తుంచుకొని. ఈరోజు కలవడానికి వచ్చిన. నారాయణరావు పటేల్ కు గ్రామస్తులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు బెల్గాం తండావాసులు. తదితరులు పాల్గొన్నారు.



## ఈ.వీ.ఎం. గోదాము తనిఖీ...

**( గుండేటిరాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) జూన్ 4.**

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు సాధారణ తనిఖీ లో భాగంగా గురువారం రోజున జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ దరూర్ క్యాంప్ లో గల ఈ.వీ.ఎం. లను భద్రపరిచిన గోదామును రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ ప్రతినెల ఈ.వీ.ఎం లను తనిఖీ చేయడం జరుగుతుందని గోడౌన్ లోని యంత్రాల భద్రత, సి.సి. కెమెరాల పనితీరు, సాంకేతికపరమైన అంశాలను సమగ్రంగా పరిశీలించడం జరిగిందని తెలిపారు. గోదాము వద్ద ఎలాంటి లోపాలు లేకుండా పటిష్టమైన భద్రత ఉండాలని, నిత్యం అప్రమత్తత తో పర్యవేక్షించాలని సిబ్బందికి సూచించారు.ఈ పర్యవేక్షణలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్ లత, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, జగిత్యాల అర్బన్ ఎమ్మార్వో రామ్మోహన్, రాజకీయ పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.



## ఎం.ఆర్.సి.కార్యాలయం లో ఉచిత పాఠ్యపుస్తకాలు పంపిణీ

### మండల విద్యాశాఖ అధికారి. మానుపాటి పాపమ్మ.

**నర్సంపేట, చెన్నరావుపేట, జూన్ 04 (ప్రజా తీర్పు ప్రతినిధి)**

చెన్నరావుపేట మండల విద్యా వనరుల కేంద్రం లో మండల విద్యాశాఖ అధికారి మానుపాటి పాపమ్మ చేతుల మీదుగా మండలం లోని పాఠశాలలకు పాఠ్య పుస్తకాలు ను పంపిణీ చేయడం జరిగింది. ఎం.ఈ.ఓ. మాట్లాడుతూ ఉపాధ్యాయులు పాఠశాలలో విద్యార్థులను అత్యధిక సంఖ్యలో చేర్పించాలని అలాగే ఈ పాఠ్యపుస్తకాలను విద్యార్థులకు పాఠశాల తెరవగానే అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయ సంఘాల నాయకులు నరసింహారెడ్డి, సత్యనారాయణ ఉపాధ్యాయులు ఇంద్ర కర్ణాకర్ రెడ్డి,జయప్రకాష్, సురేష్, మధుబాబు, రామకృష్ణ, రమేష్ మరియు ఏం.ఆర్.సి. సిబ్బందిస్వప్న, అశోక్, యాదగిరి, సీఆర్పీలు సంపత్, స్వామి, బాలు, శిల్ప తదితరులు పాల్గొన్నారు.



## నూతన పైప్ లైన్ తో పాటు రోడ్డు వెడల్పు పనులను ప్రారంభించిన మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ దాసరి రమేష్

**నర్సంపేట జూన్ 4 (ప్రజాతీర్పు )**

ఖానాపురం మండల కేంద్రంలో చాగంటి వెంకటేశ్వర్లు ఇంటి నుండి భద్రారెడ్డి ఇంటి వరకు నూతన పైప్ లైన్ పనులతో పాటు రోడ్డు వెడల్పు పనులను సర్పంచ్ దాసరి రమేష్ కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రమేష్ మాట్లాడుతూ.. ప్రజా అవసరాలను గుర్తించి గ్రామపంచాయతీ నిధుల ద్వారానే నూతన పైప్ లైన్ నిర్మాణం చేపడుతున్నట్లు దీని ద్వారా ఇరుకుగా ఉన్న సిసి రోడ్డుకు ముగింపు పలికి వెడల్పు రోడ్లకు శ్రీకారం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఉప్పు రాజు, వార్డు సభ్యులు కందుల రమాదేవి, గుండ్లపల్లి విజయ్, చలిగంటి మల్లికార్జున్, ఈలపొంగు కొమరమ్మ, మాజీ ఉపసర్పంచ్ మేడిద కుమార్ గ్రామస్తులు కామిశెట్టి సుధీర్, పల్నాటి శ్రీనివాస్, రాగం సతీష్, కందుల సాంబయ్య, మల్లోజు పరిపూర్ణ, చాగంటి వెంకటేశ్వర్లు,మొహినోద్దీన్, కసుబాద సాంబయ్య పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలలో నే నాణ్యమైన విద్య

### జిల్లా విద్యాధికారి రాము...

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) జూన్ 4.**




ప్రభుత్వ పాఠశాలల్లో నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని వారి సేవల ద్వారానే ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యా అందుతుందని జిల్లా విద్యాధికారి రాము అన్నారు ఈరోజు భీమారం మండల్ లోని రంగాపూర్ లో ఈనెల మూడు నుండి 18 వరకు జరుగుచున్న జయశంకర్ బడిబాట ర్యాలీలో పాల్గొని అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులు మరియు గ్రామ ప్రజలతో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యతో పాటు సంస్కారం నేర్పబడుతుందని వారన్నారు ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం తో పాటు ఈ విద్యా సంవత్సరం ఉదయం అల్పాహారం అందించడం జరుగుతుందని అదేవిధంగా 9 రకాల వస్తువులతో కూడిన కిట్లు కూడా అందించబడతాయని జిల్లా ఈ సంవత్సరం కొత్తగా 26 ప్రీ ప్రైమరీ పాఠశాల ప్రారంభిస్తున్నామని ఈ సంవత్సరం బాసర త్రిబుల్ ఐటీ లో 126 మంది విద్యార్థులకు సీట్లు సాధించడం జరిగిందని నేడు సమాజంలో ఉన్నత స్థానంలో ఉన్న వారందరూ ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాలలో చదివిన వారేనని వారన్నారు అందుకని గ్రామ ప్రజలు అందరు సహకరించి విద్యార్థులందరిని ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని వారన్నారు ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు బహుముఖ ప్రజ్ఞాశాలుగా తీర్చిదిద్దబడతారని వారన్నారు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్చి ప్రభుత్వ పాఠశాలను బలోపితం చేయాలని వారన్నారు అనంతరం బాసర త్రిబుల్ ఐటీ లో సీట్ సాధించిన విద్యార్థికి గత విద్యా సంవత్సరం 10వ తరగతిలో 500 పైగా మార్కులు సాధించిన విద్యార్థుల ను సన్మానించారు అనంతరం విద్యార్థులకు పి అర్ టి యు టి ఎస్ సంఘం సహకారంతో విద్యార్థులకు స్పోర్ట్స్ మెటీరియలను అందజేశారు అనంతరం ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రుల తో మాట్లాడారు జిల్లా విద్యాధికారి ని గ్రామ ప్రజలు సన్మానించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మకిలి కావేరి కుమార్ మండల విద్యాధికారి మధుసూదన్ రెడ్డి పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనంద్ రావు యాల్ల అమర్నాథ్ రెడ్డి ఉప సర్పంచ్ బోయిని పెల్లి రాంమోహన్ రావు మేడిపల్లి మండల విద్యాధికారి లక్ష్మి నరసయ్య స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ వెంకట్ రమణ పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్వప్న సిఆర్పి బర్ల నారాయణ ఉపాధ్యాయులు వార్డు సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



## ప్రజాపాలన ప్రగతికి ప్రణాళిక 99 రోజుల అవగాహన కార్యక్రమం

### ముఖ్యఅతిథిగా డీసీపీ ఏ భాస్కర్

**(వి,వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాప్ రిపోర్టర్) జూన్ 4**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంచిర్యాల డీసీపీ, బెల్లంపల్లి 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సుభాష్ నగర్ బస్తీలో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా డీసీపీ, ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ గంజాయి వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు, యువత భవిష్యత్తుపై, ఆరోగ్యంపై మరియు కుటుంబ వ్యవస్థపై అది చూపే ప్రతికూల ప్రభావాల గురించి వివరించారు. మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, గంజాయి వంటి మత్తు పదార్థాల వినియోగాన్ని పూర్తిగా నిరోధించాలని సూచించరూ అలాగే, ప్రస్తుతం పెరుగుతున్న సైబర్ నేరాల గురించి అవగాహన కల్పిస్తూ, ఆన్‌లైన్ మోసాలు, ఓటీపీ మోసాలు, ఫేక్ ఇన్వెస్ట్‌మెంట్ స్కీములు, సోషల్ మీడియా మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎలాంటి అనుమానాస్పద కాల్స్, మెసేజ్‌లు లేదా లింక్‌లకు స్పందించవద్దని, సైబర్ మోసాలకు గురైతే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. మహిళల భద్రత కోసం పోలీసు శాఖ చేపడుతున్న చర్యలను వివరించి, మహిళలు ఎలాంటి వేధింపులు ఎదురైనా నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ బెల్లంపల్లి కూడా పాల్గొని ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. మాదక ద్రవ్యాల నిర్మూలన, సైబర్ నేరాల నివారణ మరియు మహిళల భద్రత విషయంలో ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ అవగాహన కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, తన్నీరు రమేష్, మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి రమేష్ బాబు, టూ టౌన్ ఎస్ హెచ్ ఓ , చిలుముల కిరణ్ కుమార్, స్థానిక ప్రజలు, యువత, మహిళలు మరియు పోలీసు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భైంసా పట్టణంలోని కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

**(కపిల్ వాగ్మారే సిఆర్ కే,ప్రజా తీర్పు భైంసా) జూన్ 04**



భైంసా పట్టణంలో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా భైంసా అర్బన్,మరియు భైంసా రూరల్ సంబంధించిన లబ్ధిదారులకు మొత్తం 185 చెక్కులను ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్, పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వివాహ ఖర్చుల భారం తగ్గించేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ పథకాలు సమాజంలోని పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో ఉపయోగకరంగా నిలుస్తున్నాయని ఆయన అన్నారు. ప్రజలు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో సర్పంచులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## మున్సిపల్ పరిధిలో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

### జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.చంద్రయ్య

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాప్ రిపోర్టర్) జూన్ 3**

బెల్లంపల్లి మున్సిపాలిటీలో అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.చంద్రయ్య అన్నారు. బుధవారం జిల్లాలోని బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న పలు అభివృద్ధి పనులను మండల తహసిల్దార్ కృష్ణ, మున్సిపల్ కమిషనర్ రమేష్, మున్సిపల్ చైర్‌పర్సన్ స్వాతి, అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అమృత్ 2.0 పనులను వేగవంతం చేయాలని, సంబంధిత అధికారులు, గుత్తేదారులు సమన్వయంతో పని చేయాలని, పెండింగ్ అంశాలను వెంటనే పరిష్కరించి నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేయాలని తెలిపారు. ప్రతిపాదిత నూతన డంపింగ్ యార్డ్ స్థలాన్ని పరిశీలించి ఘన వ్యర్థాల నిర్వహణకు అవసరమైన మౌలిక సదుపాయాల ఏర్పాటు, భూ లభ్యత, పర్యావరణ ప్రమాణాల అమలుపై చర్యలు చేపట్టాలని, పట్టణ పరిశుభ్రతను మెరుగుపర్చేందుకు ఆధునిక వ్యర్థాల నిర్వహణ వ్యవస్థను అభివృద్ధి చేయాలని తెలిపారు. ఫుడ్ ప్రాసెసింగ్ జోన్, పాత డంపింగ్ యార్డ్‌ను సందర్శించిన అదనపు కలెక్టర్, భూ సంబంధిత అంశాలు, నిర్వహణ పరిస్థితులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. మార్కెట్ యార్డ్‌లోని ఆక్రమణలను పరిశీలించి ప్రజా అవసరాలకు సంబంధించిన స్థలాలను ఆక్రమణల నుండి విముక్తం చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చట్టపరమైన చర్యలతో ఆక్రమణలను తొలగించాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లకు మంజూరైన బిల్లులు, గృహ నిర్మాణ పురోగతి, సమస్యలను పరిష్కరించేలా సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. బెల్లంపల్లి నియోజకవర్గ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (ఈఆర్ఓ) హోదాలో బెల్లంపల్లి తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజలకు ఎన్నికల సేవలు, ఓటరు జాబితా సంబంధిత సేవలు సులభంగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తహసీల్దార్ కార్యాలయంలో ఎన్నికల పర్యవేక్షకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఓటరు జాబితాల నిర్వహణ, దరఖాస్తుల పరిష్కారం, ఎన్నికల విధుల నిర్వహణలో పారదర్శకత పాటించాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియలో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంజినీరింగ్ సిబ్బంది, ఎన్నికల పర్యవేక్షకులు, కౌన్సిలర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లిలో పర్యటించిన అదనపు కలెక్టర్ పి.చంద్రయ్య

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాప్ రిపోర్టర్) జూన్ 3**



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి శాసనసభ్యులు, గడ్డం వినోద్ వెంకటస్వామి, ఆదేశాల మేరకు మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య మున్సిపల్ అడ్మిన్ తో కలిసి బెల్లంపల్లి పట్టణంలో పర్యటించిన బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి దావా స్వాతి రమేష్ బాబు ఈ సందర్భంగా బెల్లంపల్లి పట్టణానికి గోదావరి నుంచి మంచినీటిని అందించాలని ప్రయత్నంలో భాగంగా చేపట్టిన అమృత్ 2.0 పనులను పరిశీలించి పనులు నత్త నడకన సాగడంతో త్వరగా పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను,కాంట్రాక్టర్ ను ఆదేశించారు..పట్టణ డంపింగ్ యార్డ్ ను పరిశీలించడం జరిగింది.. ఈ సందర్భంగా డంపింగ్ యార్డ్ సమస్యను అడిషనల్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా, డంపింగ్ యార్డ్ ఏర్పాటు కొరకు రెండు స్థలాలను పరిశీలించడం జరిగింది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటిగ్రేటెడ్ స్కూలు నిర్మాణం కొరకై పట్టణంలో స్కూల్ నిర్మించే ప్రదేశంలో ఇరిగేషన్ డిపార్ట్మెంట్ నుంచి అనుమతులకు సంబంధించి సమస్య ఉందని తెలుపగా సంబంధిత అధికారులతో అడిషనల్ కలెక్టర్ గారు మాట్లాడడం జరిగింది... అదేవిధంగా పట్టణంలోని ప్రధాన రహదారిని ఆనుకొని నిర్మించిన అక్రమ షెడ్ లను తొలగించాలని, పార్కింగ్ కు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు.. రోడ్లపై వ్యాపారాలు చేసుకుంటున్నా చిరు వ్యాపారులకు ప్రత్యమ్న్యాయ స్థలాలు చూపిస్తామని హామీ ఇచ్చారు.పట్టణంలోనికి ఇండ్లకు రిజిస్ట్రేషన్లు జరగకపోవడంతో ఏదైనా అత్యవసర పరిస్థితులలో ప్రజలు తమకు చెందిన ఇంటిని కాని స్థలాన్ని కానీ తనాఖా పెట్టాలన్నా, విక్రాయించాలన్నా అనేక ఇబ్బందులు పడుతున్నారని కాబట్టి వెంటనే బెల్లంపల్లి పట్టణంలోని ఇళ్లకు, స్థలాలకు రిజిస్ట్రేషన్లు అయ్యేలా చూడాలని అడిషనల్ కలెక్టర్కు బెల్లంపల్లి మున్సిపల్ చైర్పర్సన్, స్థానిక కౌన్సిలర్లు వినతి పత్రం అందజేశారు.అనంతరం పట్టణంలోని పలు బస్తీలలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. త్వరితగతిన ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని సంబంధిత లబ్ధిదారులకు సూచించారు.. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్, పలువురు మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

# అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలి

### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**( గుండేటిరాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) జూన్ 4.**



99 రోజుల ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా మేడిపల్లి మండలం పోరుమల్ల గ్రామంలో గురువారం నిర్వహించిన ప్రత్యేక గ్రామసభలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామసభలో వర్షాకాల ముందస్తు చర్యలు, ఘన వ్యర్థాల నిర్వహణ మరియు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం, జల సంరక్షణ, వన మహోత్సవం, సురక్షిత తాగునీరు, వ్యవసాయ రంగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మహిళా సంరక్షణ, "అరైవ్ అలైవ్" కార్యక్రమం ద్వారా రోడ్డు భద్రతపై అవగాహన తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యంలో గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, ఘన వ్యర్థాల నిర్వహణను సమర్థవంతంగా అమలు చేయాలని అన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిరోధించేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. జల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, వన మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేసి పచ్చదనాన్ని పెంపొందించాలని సూచించారు. మహిళల భద్రత, రోడ్డు భద్రత అంశాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ గ్రామాల్లో సురక్షితమైన తాగునీటి సరఫరా కోసం అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. రానున్న వ్యవసాయ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని రైతులు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు వినియోగిస్తూ వ్యవసాయ శాఖ సూచనలు పాటించాలని తెలిపారు. వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని, నీటి వనరులను సంరక్షిస్తూ ప్రజల భాగస్వామ్యంతో గ్రామాభివృద్ధికి కృషి చేయాలని పేర్కొన్నారు. గ్రామంలో ఐదు అంగన్‌వాడీ భవనాల నిర్మాణానికి ప్రతిపాదనలు ఉండగా, ఇప్పటికే ఒక భవనానికి మంజూరు లభించిందని, మిగిలిన భవనాలకు అవసరమైన భూమి అందుబాటులో ఉంటే మంజూరు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే మూడు వీఓ భవనాల నిర్మాణానికి ప్రతిపాదనలు ఉండగా, ఒక భవనానికి ఇప్పటికే మంజూరు లభించిందని, మిగిలిన రెండు భవనాలకు భూమి అందుబాటులో ఉంటే మంజూరు కల్పిస్తామని పేర్కొన్నారు. మంజూరైన భవనాల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి, జిల్లా సంక్షేమ శాఖ అధికారి భాస్కర్, ఎంపీడీవో, తహసీల్దార్, సంబంధిత శాఖల అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామస్థులు మరియు తదితరులు పాల్గొన్నారు.



## టియుడబ్ల్యూజే ( ఐజేయు) ఉపాధ్యక్షుడు పోశెట్టిని పరామర్శించిన యూనియన్ నాయకులు

**(కపిల్ వాగ్మారే సిఆర్ కే, ప్రజా తీర్పు భైంసా) జూన్ 04**

టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా ఉపాధ్యక్షుడు పోశెట్టిని పరామర్శించిన యూనియన్ నాయకులు ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి కొండూరి రవీందర్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ యోగేష్ కుమార్, సభ్యుడు డిఎస్ మధు, పోశెట్టి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని మళ్లీ సాధారణ కార్యకలాపాల్లో పాల్గొనాలని ఆకాంక్షించారు. ప్రమాదం నుంచి కోలుకుంటున్న పోశెట్టికి, యూనియన్ ఎల్లప్పుడు అండగా ఉంటుందని యూనియన్ నాయకులు తెలిపారు.



## ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా కల్లూర్‌లో ప్రత్యేక గ్రామ సభ

**కోరుట్ల, జూన్ 4 (ప్రజాతీర్పు)**

ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా కల్లూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ చిట్నెనీ లత--రమేష్ ఆధ్వర్యంలో గురువారం ప్రత్యేక గ్రామ సభ నిర్వహించారు. ఈ గ్రామ సభలో వర్షాకాల ముందస్తు చర్యలు, ఘన వ్యర్థాల నిర్వహణ, జల సంరక్షణ, త్రాగునీటి సరఫరా, వ్యవసాయం, మహిళా సంరక్షణ తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఇట్టి కార్యక్రమానికి కోరుట్ల ఎంపీడీవో ఓదెల రామకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు సూచనలు, సలహాలు అందించారు. వర్షాకాలంలో పారిశుద్ధ్య చర్యలు చేపట్టడంతో పాటు నీటి వనరుల సంరక్షణకు గ్రామస్థులు సహకరించాలని సూచించారు. గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం కీలకమని పేర్కొన్నారు. ఈ గ్రామ సభలో ఉప సర్పంచ్ జంగా స్వామి, వార్డు సభ్యులు తర్ర సునీత, రామగిరి శ్రీధర్, చిట్నెనీ శైలజ, సంకే స్రవంతి, గజం గంగాధర్, చిట్నెనీ జగన్, వనతడుపుల పెద్దిరాజు, పంచాయతీ కార్యదర్శి శ్రీరాముల సరిత, కరోభార్ అచ్చ ప్రమోద్, గ్రామ ప్రజలు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, యువజన నాయకులు, యువకులు, మహిళలు, గ్రామ అధికారులు పాల్గొన్నారు. గ్రామ అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి సంబంధించిన అంశాలపై గ్రామస్థులతో అధికారులు చర్చించి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.



## దశ దిన కర్మ కార్యక్రమానికి బియ్యాన్ని అందచేసిన- రాణా ప్రతాప్ రెడ్డి

**నర్సంపేట జూన్ 4 (ప్రజాతీర్పు)**

నర్సంపేట నియోజకవర్గం , నర్సంపేట పట్టణం సర్వాపురంకి చెందిన మంద వీరయ్య దశ దిన కర్మ కార్యక్రమానికి ౹50 కేజీల బియ్యాన్ని అందించిన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా॥ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, కొంకిస విగ్నేష్ గౌడ్, గోగుల సందీప్ రెడ్డి, సామల ప్రవీణ్ కుమార్, బూరుగు సాయిరాజ్, మండల రాకేష్, పోనుగోటి రవీందర్ చారి, చిలువేరు అన్వేషు, తరుణ్ కుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు.



## టేకులపల్లిమండలంలోగ్రామసభలులిగ్రామాలలో పరిసరాల పరిశుభ్రత పై దృష్టి సారించాలి

### మండల స్పెషల్ ఆఫీసర్ కొండపల్లి శ్రీరామ్

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు టేకులపల్లి) జూన్ 04**

టేకులపల్లి :99 రోజుల ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా టేకులపల్లి మండలం నందు 9 గ్రామ పంచాయతీల లో గ్రామ సభలు నిర్వహించడం జరిగింది ముఖ్యంగా మేళ్లమడుగు గ్రామ పంచాయతీ నందు జరిగిన గ్రామ సభకు గ్రామ సర్పంచ్ ఈర్పా విజయ అధ్యక్షత వహించడం జరిగింది మరియు ఈ కార్యక్రమంలో టేకులపల్లి మండల ప్రత్యేక అధికారి మరియు ఖమ్మం జిల్లా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కొండపల్లి శ్రీరామ్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ రాబోయే వచ్చు వర్షాకాలంలో పారిశుధ్యం పిచ్చి మొక్కల తొలగింపు డ్రైనేజీల శుభ్రతను సురక్షిత తాగునీరు ఘణ వ్యర్థ పదార్థాల నిర్వహణ, జల సంరక్షణ మన సంరక్షణ మరియు మొక్కల పెంపకం వ్యవసాయ శాఖలో భాగం గా తీసుకోవలసిన జాగ్రత్తలు విద్యుత్ సమస్యలు నేటిపారుదల శాఖకు సంబంధించిన సమస్యలు ఉపాధి హామీ పథకం పనుల నిర్వహణ ఇంకుడు గుంతల ఏర్పాటు మొక్కల పెంపకం వరద నివారణ చర్యలు కొత్తగా కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ౦ఎ౦ నియమ నిబంధనలు పై గ్రామస్తులందరికీ వివరించి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ ఈసం శ్రీనివాసరావు ఇల్లందు క్లస్టర్ అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ విజయ భాస్కర్ రెడ్డి టేకులపల్లి ఇంచార్జ్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి రవీంద్రనాథ్ ఉపాధి పథకం ఏపీవో. కాళంగి శ్రీనివాస్ డి ఆర్ డి ఏ అధికారి రాజు ఇంజనీరింగ్ కన్సల్టెంట్ తిరుపతి గ్రామ కార్యదర్శి జీవన్ ఏఈఓ రెహనా బేగం హెల్త్ డిపార్ట్మెంట్ సిబ్బంది ఇంద్రజ ఫీల్డ్ అసిస్టెంట్ సరిత గ్రామ ప్రజలు యువకులు ఉపాధి హామీ వేతనదారులు వార్డు మెంబర్లు తదితరులు



## వెల్లంకి లక్ష్మీ నారాయణక 5వ వర్ధంతి

**(పగడాల రామారావు ప్రజా తీర్పు గార్ల మండల ప్రతినిధి) జూన్ 4**

గార్ల : స్థానిక మండలసిపిఐ సీనియర్ నాయకులుయు రాంపురం గ్రామ శాఖ మాజీ కార్యదర్శి కామ్రేడ్ ఎల్లంకి లక్ష్మీనారాయణ 5వ వర్ధంతిని సీపీఐ గార్ల మండల సమితి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పాకాల ఎటి ఒడ్డున గల వారి స్మారక స్థూపం వద్ద గురువారంనాడు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళు ‌అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టేబోయిన శ్రీనివాస్,మాట్లాడుతూ వెల్లంకి లక్ష్మి నారాయణ ఆయన జీవితమంతా బడుగు బలహీన వర్గాల బాగుకోసం తపించారన్నారు. ఆయన ఆశయ సాధన కొరకు సీపీఐ పార్టీ కృషి చేస్తుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న, సింగు రమేష్, దార్ల నాగేష్, లావుడ్య భీముడు, గుండా సుధాకర్ రెడ్డి, సిరిమర్తి నాగరాజు, పాల్గొన్నారు.



## మనిషికి మరణం ఉంటుంది కానీ మానవత్వానికి మరణం ఉండదని నిరూపించిన టెన్త్ క్లాస్ బ్యాచ్ మిత్రబృందం

**నర్సంపేట జూన్ 3 (ప్రజాతీర్పు)**

ఇటీవల కాలంలో చిన్ననాటి మిత్రురాలు బిజిలి సరోజన తండ్రి సారయ్య అనారోగ్య రీత్యా అకాల మరణం చెందినారు మిత్రులు పల్లకొండ రాజు సమాచారం మేరకు 1998 - 1999 టెన్త్ క్లాస్ బ్యాచ్ మిత్రులు సారయ్య దశదినకర్మ లో పాల్గొని వారి చిత్రపటానికి నివాళులర్పించారు అనంతరం మిత్ర బృందం బిజిలి సరోజన కు16,150 రూపాయలు ఆర్థిక సహకారం అందించడం జరిగింది అనంతరం మిత్రుల బాధ్యులు కడారి శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ రక్త సంబంధీకులే సహకారం అందించని నేటి రోజుల్లో ఎప్పుడో చిన్నప్పుడు చదువుకున్నటువంటి బాల్యమిత్రులు (26 సంవత్సరాల క్రితం) కలిసి నిరుపేద కుటుంబానికి చెందిన సహచర మిత్రురాలు కు సాయం చేయాలని అందరం ఒకటై ఒక పుణ్య కార్యక్రమానికి శ్రీకారం చుట్టం... 26 మంది దాతల సహకారంతో చేయూత అందించి కనీస బాధ్యత నెరవేర్చామన్నారు సరోజన కుటుంబ సభ్యులకు మిత్రబృందం సహకారం ఎల్లవేళలా ఉంటుందన్నారు మిత్రబృందం గౌరవ సలహాదారులు ఈదుల కృష్ణ మాట్లాడుతూ కులం మతం కంటే స్నేహబంధం గొప్పదని దానికి చేయూత సేవా కార్యక్రమమే నిర్వచనం అన్నారు ఇలాంటి కార్యక్రమాల ద్వారా మిత్రుల ఐక్యతకు దోహదపడుతుంది పేర్కొన్నారు ఇట్టి కార్యక్రమంలో దండు శోభన్ కడారి శ్రీనివాస్ ఈదుల కృష్ణ పల్లకొండ రాజు ఎస్కే గోరిమియా ఈదుల గణపతి బాశబోయిన సంపత్ ఓర్సు రవి దండు చిరంజీవి ముదిరాజ్ మరియు సరోజన కుటుంబ సభ్యులు బంధుమిత్రులు పాల్గొన్నారు

## విత్తనాలు ఎంపిక విషయంలో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి

### జిల్లా ఆత్మ డైరెక్టర్ తూటి పావని రమేష్.

**నర్సంపేట, చెన్నారావుపేట, జూన్ 04 (ప్రజా తీర్పు ప్రతినిధి)**



రాబోయే వర్షాకాల పంట సాగులో రైతులు సాగు కోసం వినియోగించే విత్తనాల ఎంపికలో జాగ్రత్తలు పాటిస్తూ నాణ్యమైన, ప్రభుత్వం గుర్తింపు పొందిన విత్తనాలను కొనుగోలు చేయాలని జిల్లా ఆత్మ డైరెక్టర్, జిల్లా కాంగ్రెస్ మహిళా ప్రధాన కార్యదర్శి, మాజీ సర్పంచ్ తూటి పావని రమేష్ అన్నారు. డీలర్లు రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు అమ్మాలని, అధిక ధరలకు, నకిలీవి అమ్మితే అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. రైతులు విత్తనాలు, మందులు కొనుగోలు చేసిన బిల్లులను పంట కాలం పూర్తయ్యే వరకు భద్రపరచుకోవాలని సూచించారు.

## ప్రభుత్వ అనుమతి లేని విత్తనాలను .. అమ్మితే కఠిన చర్యలు....

### వ్యవసాయ అధికారి కావటి రామారావు, ఎస్ ఐ సాయికుమార్.

**(పగడాల రామారావు ప్రజా తీర్పు గార్ల మండల ప్రతినిధి) జూన్ 4**



గార్ల స్థానిక మండల కేంద్రంలో విత్తనాల దుకాణలలో సీడ్ టాస్క్ ఫోర్స్ అధికారులు మండల వ్యవసాయ అధికారి కావటి రామారావు , ఎస్ ఐ సాయి కుమార్ లు గురువారం తనిఖీలు నిర్వహించి షాపులలోవిత్తనాల నిల్వలు లైసెన్స్ లు.. స్టాక్ రిజిస్టర్ లు.. బిల్లు లు.. లేబులింగ్ ,నాణ్యత ప్రమాణాలను పరిశీలించినారు... ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతి లేని బి టీ 3 (డీ3) విత్తనాలను షాపు యందు నిల్వ ఉంచినా రైతులకు అమ్మాజూపినా సంబంధిత డీలర్స్ పై కఠిన చర్యలు తీసుకొంటామని అనధికార లేదా గడువు దాటిన విత్తనాలు రైతులకు అమ్మితే ఉపేక్షించేది లేదని వారు హెచ్చరించారు... షాపు లో విత్తనాల నిల్వ బోర్డులు రైతులకు కనిపించే విధంగా ఏర్పాటు చేయాలని విత్తనాలు అమ్మే సమయంలో రైతులకు బిల్లులు తప్పకుండా ఇవ్వాలని... బ్రాండెడ్ విత్తనాలు మాత్రమే రైతులకు అమ్మాలని రైతులు కోరిన విత్తనాలు మాత్రమే ఇవ్వాలని... స్టాక్ రిజిస్టర్ లు ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని..స్టాక్ రిపోర్ట్ స్టాక్స్ వచ్చిన వెంటనే వ్యవసాయ అధికారి కి తెలియజేయాలనీ అలసత్వం వహిస్తే శాఖా పరమైన కఠిన చర్యలు తప్పవని సూచించినారు... రైతులు విత్తనాలు కొనే ముందు అదీకృత లైసెన్స్ కలిగిన డీలర్స్ వద్దనే కొనుగోలు చేసి బిల్లును పంట సీజన్ ముగిసే వరకు భద్ర పరచు కోవాలని గ్రామాల్లో సంచరిస్తూ గుడ్డ సంచులలో లేబుల్ లేని విత్తనాలు అమ్మే వారి వద్ద విత్తనాలు కొని మోసపోవద్దని సూచించారు

# ఆకట్టుకున్న రామకృష్ణ డిగ్రీ & పీజీ కళాశాలల వీడ్కోలు వేడుకలు







**కోరుట్ల జూన్ 4 (ప్రజాతీర్పు)**

స్థానిక రామకృష్ణ డిగ్రీ ఓ పీజీ కళాశాలలో మూడవ సంవత్సరం విద్యార్థులకు వీడ్కోలు పలుకుతూ మొదటి, రెండవ సంవత్సరం విద్యార్థులు నిర్వహించిన "అడియోస్--2026" కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆర్కే గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ కరస్పాండెంట్ యాద రామకృష్ణ మాట్లాడుతూ, విద్యార్థులు తమ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే విధంగా కష్టపడి చదివి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. కళాశాలలో అధ్యాపకులుగా సేవలందించి ప్రస్తుతం ప్రభుత్వ ఉపాధ్యాయులుగా ఉద్యోగాలు సాధించిన లింగాల లక్ష్మణ్, పుల్ల సాయి గౌడ్, మామిడిపల్లి రామకృష్ణ, జే. రంజిత్, అలాగే విద్యుత్ శాఖలో జేఏవోగా ఉద్యోగం పొందిన కైరం కొండ ప్రసాద్ విశిష్ట అతిథులుగా పాల్గొని విద్యార్థులకు విజయ రహస్యాలను వివరిస్తూ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కళాశాల విద్యార్థుల ప్రతిభకు ఈ కార్యక్రమం వేదికగా నిలిచింది. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ హరిప్రియ అంజయ్య గౌడ్, ప్రిన్సిపాల్ బెజ్జారపు ప్రవీణ్ కుమార్, అధ్యాపక బృందం, సిబ్బంది, పెద్ద సంఖ్యలో విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.



# 9వ వార్డులో 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక' వార్డు సభ

**ఖానాపూర్,జూన్ 4 (ప్రజా తీర్పు ప్రతినిధి):**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని శాంతినగర్ 9వ వార్డులో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం వార్డు సభ నిర్వహించారు. ఈ సభను మున్సిపల్ చైర్ పర్సన్ అంకం మౌనిక మహేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె కాలనీవాసులతో సమావేశమై స్థానిక పారిశుధ్యం, తాగునీరు, వీధి దీపాల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీలో ఉన్న సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని, ఎలాంటి సమస్యలున్నా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని చైర్మన్ కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాదిరే సత్యనారాయణ, మున్సిపాలిటీ అధికారులు, మెప్మా, అంగన్వాడీ సిబ్బంది కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా పాలన 99 రోజుల కార్యక్రమంలో భాగంగా వార్డు వాసులకు అవగాహన

**ఖానాపూర్, జూన్ 4(ప్రజా తీర్పు ప్రతినిధి):**

ప్రజా పాలన 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్మల్ జిల్లా ఖానాపూర్ మున్సిపాలిటీ 5వ వార్డులో గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలకు ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలు--2026, జల సంచయ్ - జల భాగీదారి కార్యక్రమం కింద వర్షపు నీటి నిల్వ (రెయిన్ వాటర్ హార్వెస్టింగ్) నిర్మాణాల ఏర్పాటు, కాలువల పూడికతీత, శుభ్రపరిచే చర్యలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా వర్షాకాల సన్నద్ధత కోసం కార్యాచరణ ప్రణాళిక, తాగునీటి సరఫరా మరియు నిర్వహణ, నీరు నిల్వ ఉండకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పారిశుధ్య పరిరక్షణ, రోడ్లు మరియు వీధి దీపాల నిర్వహణ, మొక్కలు నాటడం, పర్యావరణ పరిరక్షణ చర్యలు, ప్రజా సమస్యల పరిష్కారానికి సంబంధించిన అంశాలపై కాలనీ వాసులకు వివరించారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ మేస పోసమ్మ, వార్డు ఆఫీసర్ సంజయ్, రాహుల్, లతీఫా, రాజు, అంగన్వాడీ టీచర్ పుష్ప, వీవో మంగమ్మ, ఆశా వర్కర్ త్రివేణి, నాయకులు మేస సతీష్, నేత శ్యామ్, ఆసిఫ్, వాసే ఖాన్, గంగ నరసయ్య, మెడికల్ గంగాధర్, శిరీష్, రాజేందర్, హరీష్, సుందర్ ప్రసాద్ పాల్గొన్నారు.



# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక: గాంధీనగర్‌లో వార్డు సభ

**ఖానాపూర్,జూన్ 4(ప్రజా తీర్పు ప్రతినిధి):**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక' 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆదేశాల మేరకు ఖానాపూర్ 1వ వార్డు పరిధిలోని గాంధీనగర్‌లో వార్డు సభ నిర్వహించారు. ఈ సభలో శాంతినగర్ నుండి గాంధీనగర్ వరకు వీధి దీపాల ఏర్పాటు, కొత్త రేషన్ షాపు మంజూరు, స్మశాన వాటికకు స్థల కేటాయింపు, సీసీ రోడ్లు, డ్రైనేజీ మరియు తాగునీటి సమస్యలపై స్థానికులతో విస్తృతంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ గొర్రె తిరుమల గంగాధర్, ఆత్మా కమిటీ చైర్మన్ తోట సత్యం, వార్డు ఆఫీసర్ సురేందర్, డీలర్ రాజేందర్, మద్దెల కృష్ణతో పాటు మున్సిపల్ అధికారులు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు, ఆరోగ్య శాఖ అధికారులు మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# పేదల ఆత్మగౌరవానికి ప్రతీకగా ఇందిరమ్మ ఇళ్లు

- మహేశ్వరం నియోజకవర్గానికి 3500 గృహాలు
- త్వరలో అన్ని ఇళ్ల నిర్మాణాలు పూర్తి: కిచ్చెన్నగారు

**(వై యాదగిరి ప్రజాతీర్పు మహేశ్వరం రిపోర్టర్) జూన్. 04**



పేదల ఆత్మగౌరవం పెంచేలా ఇందిరమ్మ ఇళ్లను నిర్మిస్తున్నట్లు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి తెలిపారు. తొలివిడతలో మహేశ్వరం నియోజకవర్గానికి 3500 గృహాలకు తెలంగాణ ప్రభుత్వం అనుమతులు ఇచ్చినట్లు కేఎల్ఆర్. చెప్పారు. 60 గజాల స్థలాల్లో సొంతింటి కలను నెరవేర్చుకున్నారని... ఆడపడుచుల కళ్లలో ఆనందం, ఆత్మగౌరవం తొణికిసలాడు తుందన్నారు. ఇప్పటికే దాదాపు 500 ఇళ్లకు పైగా గృహప్రవేశాలు చేయగా... మరో 3వేల ఇళ్లు చివరి దశ నిర్మాణంలో ఉన్నాయని లక్ష్మారెడ్డి అన్నారు. ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు కట్టుకున్న ప్రతీ ఒక్కరికీ విడతల వారీగా రూ.5లక్షలు అందజేస్తుందన్నారు. ఏదైనా టెక్నికల్ ప్రాబ్లమ్ తో ఆలస్యమైన ఆందోళన పడొద్దని కిచ్చెన్నగారు సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో రెండో విడతలో ఇల్లు లేని ప్రతీ నిరుపేద, మధ్యతరగతి ఆడపడుచులందరికీ సొంతింటి కలను నెరవేర్చుతామని కేఎల్ఆర్. అన్నారు. గత బీఆర్ఎస్ హయాంలో డబుల్ బెడ్ రూమ్స్ నిర్మించి కనీసం ఒక్కరికైనా... ఇవ్వలేదన్నారు. శిథిలావస్థకు చేరే దుస్థితి నాటి ప్రభుత్వంలో ఉందన్నారు. మహేశ్వరం, కందుకూరు సహా నియోజకవర్గంలో అనేక గృహ ప్రవేశాల్లో లబ్ధిదారులతో కలిసి లక్ష్మారెడ్డి కిచ్చెన్నగారు పాల్గొన్నారు.

# పాఠశాల స్థాయిలోనే లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి

- క్రమశిక్షణ సరైన మార్గదర్శకత్వం విజయానికి మూలం
- వైభవ్ సూర్యవంశీ, సచిన్ టెండూల్కర్ ను స్ఫూర్తిగా తీసుకోవాలి
- సిబిఐ మాజీ జెడి వివి లక్ష్మీనారాయణ




**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) జూన్ 4**

పాఠశాల స్థాయిలో ఉన్నప్పుడే విద్యార్థులు తమ భవిష్యత్తు లక్ష్యాలు నిర్ధర్శించుకోవాలని, అందుకు అనుగుణంగా చిన్నప్పటి నుండే కష్టపడాలని సిబిఐ మాజీ జెడి వివి లక్ష్మీనారాయణ ఉద్బోదించారు. పునాది గట్టిగా ఉన్నప్పుడే భవనం పటిష్టంగా ఉంటుందని పేర్కొన్నారు. క్రికెట్ క్రీడలో ప్రపంచ దృష్టిని ఆకర్షించిన 15 ఏళ్ల కుర్రాడు వైభవ్ సూర్యవంశీ నాలుగేళ్ల వయసు నుండే బ్యాట్ పట్టుకొని క్రికెట్ ఆడడం మొదలు పెట్టాడని అన్నారు. అలాగే భారతరత్న, ప్రముఖ క్రికెట్ క్రీడాకారుడు సచిన్ టెండూల్కర్ సైతం చిన్నప్పటినుండే లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఆ దిశగా కృషి చేయడం వల్లనే ప్రపంచ స్థాయి మేటి క్రికెట్ గా పేరుగాంచినట్టు లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. వీరు స్ఫూర్తిగా పాఠశాల స్థాయి నుండే విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని అందుకు అనుగుణంగా కృషి చేయాలని కోరారు. గురువారం స్థానిక ఎలైట్ హోటల్లో " రేసోనెన్స్ ఫౌండేషన్ సెంటర్ " ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ క్రమశిక్షణ సరైన మార్గదర్శకత్వం విజయానికి మూలమని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి తన మేదస్సు శక్తివంతంగా ఉండడానికి ప్రతిరోజు విధిగా ఐదు పనులు చేయాలని సూచించారు. అందులో ఒకటి 21 బస్కీలు ( సిట్ అప్స్ ), తీయడం, 100 నుండి ఒకటి వరకు సంఖ్యలను, అలాగే ఇంగ్లీష్ అక్షరాలను జెడ్ నుండి ఏ వరకు వెనక నుండి ముందుకు చదవాలని, సుడోకు, పజిల్లను పూర్తి చేయాలని తద్వారా మెదడు యొక్క శక్తి పెరుగుతుందని పేర్కొన్నారు. సౌత్ కొరియా దేశంలో ప్రతి పిల్లవాడు చిన్నప్పటినుండి వీటిని ప్రాక్టీస్ చేస్తాడని తద్వారా అతి చిన్న దేశమైన సౌత్ కొరియా నేడు ప్రపంచంలో అత్యుత్తమమైన సాంకేతిక నైపుణ్యం అంది పుచ్చుకొని మంచి పేరు గడించిందని తెలిపారు. ఈ ఐదు పనులు క్రమం తప్పకుండా ప్రాక్టీస్ చేయాలని ఉద్బోధించారు. అలాగే మూడు లక్ష్యాలు నిర్ధోషించుకోవాలని చెప్పారు. అవి ఒకటి తల్లిదండ్రులు గర్వపడే విధంగా ఉన్నత స్థాయికి చేరుకోవాలని, తాను చదువుకున్న పాఠశాలకే ముఖ్యఅతిథిగా వెళ్లాలని, అలాగే తన సంతకమే భవిష్యత్తులో " ఆటోగ్రాఫ్ గా " ఇచ్చే విధంగా ఎదగాలని లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని లక్ష్మీనారాయణ సూచించారు. కరీంనగర్ విద్యార్థుల సౌకర్యార్థం " రేసోనెన్స్ ఫౌండేషన్ సెంటర్ " ఇక్కడ ప్రారంభించడం సంతోషంగా ఉందని అన్నారు. ఐఐటీ జేఈఈ నీటువంటి ప్రవేశ పరీక్షల్లో ఉత్తమ శిక్షణ ఇచ్చి అత్యున్నత ఫలితాలు సాధించి జాతీయ స్థాయిలో మంచి పేరు ప్రఖ్యాతలు గడిస్తున్న రెసోనెన్స్ సెంటర్ ను కరీంనగర్ లో ప్రారంభించడం అభినందనీయమని అన్నారు. రేసోనె న్స్ సెంటర్ మేనేజింగ్ డైరెక్టర్ పూర్ణచంద్రరావు నర్రా మాట్లాడుతూ మాట్లాడుతూ అనుభవగ్యులైన అధ్యాపకులు, క్రమబద్ధమైన బోధనా పద్ధతులు, నిరంతర విద్యా పర్యవేక్షణతో ఫలితాల ఆధారిత విద్యను అందించడానికి కట్టుబడి ఉందని అన్నారు. ఈ ఫౌండేషన్ సెంటర్ విద్యార్థులకు ప్రాథమిక అంశాలను బలో పేతశీ చేసుకోవడానికి ఐఐటి జేఈఈ నీట్ ఒలంపియాడ్స్ వంటి పోటీ పరీక్షలకు ఆత్మ విశ్వాసంతో సిద్ధపడడానికి సహాయపడుతుందని అన్నారు. 2001లో రాజస్థాన్లోని కోటాలో ప్రారంభమైన ఈ సెంటరు దేశవ్యాప్తంగా 87 నగరాల్లో ఒక 150 పైగా కేంద్రాల ద్వారా 10 లక్షల పైగా విద్యార్థులకు శిక్షణ ఇచ్చినట్టు తెలిపారు. అందులో 3.3 లక్షల పైగా విద్యార్థులు ఐఐటి ఎన్ఐటి ట్రిబుల్ ఐటీ వంటి ప్రముఖ సాంకేతిక విశ్వవిద్యాలయాలు టాప్ మెడికల్ కళాశాలలో ప్రవేశాలు పొందినట్టు తెలిపారు. తమ సంస్థ సంస్థ నుండి గడచిన ఏడు సంవత్సరాలలో 6100 మంది విద్యార్థులు ఐఐటి ఎన్ఐటి ట్రిబుల్ ఐటీ ఎయిమ్స్ ఇతర అగ్రశ్రేని విశ్వవిద్యాలలో సీట్లు సాధించి అద్భుత విజయాల స్ఫూర్తితో రెసోనన్స్ ఇప్పుడు ఫౌండేషన్ సెంటర్లు పాఠశాలలో స్టడీస్ రంగాల్లోకి విస్తరించి తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా 50 పైగా క్యాంపస్లతో విజయవంతంగా దూసుకుపోతుందని తెలిపారు. కరీంనగర్ ప్రాంత విద్యార్థుల అభ్యర్థన మేరకే ఇక్కడ సెంటర్ ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. వారంలో మూడు రోజులు అది పాఠశాల విద్య అనంతరం పార్ట్ టైం గా ఈ శిక్షణ పొందవచ్చని పూర్ణచంద్రరావు పేర్కొన్నారు.



# 99 రోజుల ప్రజపాలన ప్రణాళికలో పర్యావరణ పరిరక్షణ -ప్లాస్టిక్ వాడకం నివారణ

**(వెగ్గళం రాధాకిషన్ ప్రజాతీర్పు ఇల్లంతకుంట ) జూన్ 4**

పొత్తూరు గ్రామంలో 99 రోజుల ప్రణాళికలో భాగంగా సర్పంచ్ పట్నం అశ్విని శ్రీనివాస్ అధ్యక్షతన పర్యావరణ పరిరక్షణ ప్లాస్టిక్ వాడక నివారణ కార్యక్రమంలో భాగంగా గ్రామసభ నిర్వహించాగా అందులో క్రాప్ డైవర్సిపికేషన్(అగ్రికల్చర్ ). స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (రా×=). వర్షాకాలమునకు ముందు తీసుకోవాల్సిన జాగ్రత్తలు. తడి చెత్త పొడి చెత్త నాలుగు రకాలుగా విభజించుట. ప్లాస్టిక్ వాడకం నివారణ మహిళల రక్షణ. ప్లాంటేషన్ (వన మహోత్సవం). లను ప్రజలకు వివరించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శశికళ , ఎంపీ ఓ శ్రీనివాస్, పంచాయతీ రాజ్ ఏఈ రాజేష్ ,ఆర్ డబ్లు ఎస్ ఏఈ అఖిల్ , మండల వ్యవసాయ అధికారి ప్రవీణ్ ,మండల విద్యాధికారి శ్రీనివాస్, ఏపీవో చంద్రయ్య, ఏపీఎం కుమారస్వామి, రెవెన్యూ ఆర్ ఐ సంతోష్ తో పాటు ఉపసర్పంచ్ బండారి నరేష్ గౌడ్, వార్డు సభ్యులు మౌనిక మల్లేష్, సతీష్, వెంకట్ రెడ్డి, రాములు, అనిల్ కుమార్, పావని చంద్రమౌళి, అంజలి శ్రీకాంత్, మమత నవీన్ కుమార్ మరియు గ్రామ పంచాయతీ కార్యదర్శి పద్మ, జిపిఓ దేవేంద్ర,సిబ్బంది మరియు మహిళలు,మరియూ గ్రామస్తులు తదితరులు పాలుగోన్నారు



# భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఎస్ ఐ ఆర్ పై మండల స్థాయి సమావేశం

**(పగడాల రామారావు) ప్రజా తీర్పు. గార్ల మండల ప్రతినిధి) జూన్ 4**

గార్ల మండలం కేంద్రంవర్తక సంఘం భవనం నందు భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు నక్క శివకృష్ణ ఆధ్వర్యంలో గురువారం ఎస్ ఐ ఆర్ మండల స్థాయి సమావేశం, నిర్వహించినారు, ఈ కార్యక్రమానికి బిజెపి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి పుణ్య నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు భూక్య శీను నాయక్, రాష్ట్ర మైనార్టీ మోర్చా ఎక్స్ కార్యదర్శి విమల్ కుమార్ జెన్, కౌన్సిల్ మెంబర్, జంపాల శ్రీను, ఇల్లందు అసెంబ్లీ కో కన్వీనర్, తోడేటి నాగరాజు, మండల ఇన్చార్జ్ పూణే నాయక్ మాట్లాడుతూ, ఎస్సై ఆర్ గురించి మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి 12 సంవత్సరాల పరిపాలన గురించి, వివరిస్తూ కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు దృష్టికి తీసుకెళ్లాలని, పార్టీ క్యాడర్ కి పిలుపునిచ్చారు, రాబోయే కాలంలో బిజెపి పార్టీ అధికారంలోకి రానుందని పార్టీ నాయకులు కార్యకర్తలు కష్టపడి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన సమావేశంలో తెలియడం జరిగింది, ఈ యొక్క కార్యక్రమానికి, మండల ప్రధాన కార్యదర్శి గోన సాయికృష్ణ, ఉప అధ్యక్షులు, ముఖ్య హరికృష్ణ, మండల నాయకులు గుగులోత్ దేవా,వీర్య నాయక్, గణేష్ రాంబాబు, సోనియా, వాసు, బుచ్చిబాబు, సోనియా, రాము, వెంకటేశ్వర్లు జక్క సత్యనారాయణ, విజయ్,నాగేష్, దేవేందర్, బూత్ అధ్యక్షులు సిద్ధమైన లక్ష్మయ్య, గార్ల మండలం భారతీయ జనతా పార్టీ ముఖ్య నాయకులందరూ పాల్గొనడం జరిగింది

# గ్రామ మహిళా సంఘభవనం,జీవనోపాధి ఆర్థిక సాధికారిత కేంద్రాల ప్రారంభం

- వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రైతులు తమ పంటలు వేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



**నిర్మల్ జిల్లా ప్రతినిధి,జూన్ 04(ప్రజాతీర్పు ):**

వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రైతులు తమ పంటల సాగులో మార్పులు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా సూచించారు. గురువారం కుంటాల మండలం అంబగంటి గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో జిల్లా కలెక్టర్, శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ ఏడాది ఆశించినంత స్థాయిలో వర్షపాతం ఉండకపోవచ్చని వాతావరణ శాఖ నివేదికలు సూచిస్తున్నందున రైతులు వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపిక చేసుకోవాలని అన్నారు. పంట మార్పిడి పద్ధతులను అవలంబించి, తక్కువ నీటి అవసరమయ్యే కొత్త రకాల పంటలను సాగు చేయాలని సూచించారు. ఈ విషయంలో వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవసరమైన మార్గదర్శకత్వం, ప్రోత్సాహం అందిస్తారని తెలిపారు. ఆయిల్ పామ్ సాగుపై దృష్టి సారించి అధిక లాభాలు పొందాలని, ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీని వినియోగించుకొని డ్రిప్ ఇరిగేషన్ వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాలని రైతులకు సూచించారు. నకిలీ విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, లైసెన్స్ పొందిన దుకాణాల్లోనే విత్తనాలు కొనుగోలు చేయాలని తెలిపారు. విత్తనాల కొనుగోలు సమయంలో తప్పనిసరిగా బిల్లులు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో నకిలీ విత్తనాల విక్రయాలను అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. అవసరానికి మించి ఎరువులు వాడరాదని సూచించిన కలెక్టర్, జిల్లాలో రికార్డు స్థాయిలో మొక్కజొన్న కొనుగోలు జరిగిందని, రాష్ట్రవ్యాప్తంగా మొక్కజొన్న కొనుగోలులో నిర్మల్ జిల్లా మూడో స్థానంలో నిలిచిందని తెలిపారు. రాబోయే వర్షాకాలంలో వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను కూడా పాటించాలని సూచించారు. తడి, పొడి చెత్తను వేర్వేరుగా చెత్త బండ్లలో వేయడం ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చని చెప్పారు. ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలని, ప్లాస్టిక్ వల్ల పర్యావరణ కాలుష్యంతో పాటు అనేక రకాల ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని వివరించారు. వర్షపు నీటిని వృథా కాకుండాఒడిసిపట్టుకోవాలని, సోక్‌పిట్లు నిర్మించడం ద్వారా భవిష్యత్తు తరాలకు నీటి కొరత రాకుండా చూడాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ మాట్లాడుతూ, ఈ సంవత్సరం తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నందున రైతులు కందులు, మినుములు, పెసర్లు, నువ్వులు, పొద్దుతిరుగుడు వంటి ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి పెట్టాలని సూచించారు. ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతులు మంచి లాభాలు పొందుతున్నారని, ఇతర రైతులు కూడా ఆ దిశగా ముందుకు రావాలని అన్నారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఇద్దరు లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందజేశారు. గ్రామ మహిళా సంఘ భవనం, జీవనోపాధి ఆర్థిక సాధికారిత కేంద్రాల ప్రారంభం ముందుగా జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ మహిళా సంఘ భవనం, జీవనోపాధి ఆర్థిక సాధికారిత కేంద్రాలను రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. అనంతరం శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. గ్రామసభకు హాజరైన జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, అధికారులకు మొదట గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో డీపీఓ శ్రీనివాస్, డీఆర్‌డీఓ విజయలక్ష్మి, జిల్లా వ్యవసాయ అధికారి అంజిప్రసాద్, హార్టికల్చర్ అధికారి రమణ, తహసీల్దార్ కమల్ సింగ్, ఎంపీడీఓ వనజ, సర్పంచ్ జ్యోతిబాయి, ఇతర అధికారులు, సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

# అశ్వారావుపేటలో విద్యుత్ సమస్యలపై సీజీఆర్ఎఫ్ సదస్సు

- లో-వోల్టేజ్‌తో ఎండిపోతున్న పామాయిల్ తోటలు.. అధికారుల ఎదుట రైతుల ఆవేదన
- సిబ్బంది కొరత, ట్రాన్స్‌ఫార్మర్ల సమస్యలతో విద్యుత్ సేవలు దెబ్బతింటున్నాయని ఫిర్యాదు

**భద్రాద్రి కొత్తగూడెం రూరల్,జూన్ 4(ప్రజా తీర్పు )**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండల కేంద్రంలోని స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ ప్రాంగణంలో తెలంగాణ ఉత్తర ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (టీజీఎన్‌పీడీసీఎల్) ఆధ్వర్యంలో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక (సీజీఆర్ఎఫ్-1) సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సమావేశానికి సీజీఆర్ఎఫ్ చైర్మన్ ఎన్.వి. వేణుగోపాలరావు, సభ్యులు ఎస్. దేవేందర్‌రావు, ఎం. రామారావు హాజరై విద్యుత్ వినియోగదారులు, రైతుల నుంచి ఫిర్యాదులు, వినతిపత్రాలను స్వీకరించారు. అశ్వారావుపేట మండలంతో పాటు పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో రైతులు హాజరై విద్యుత్ సరఫరా, లో-వోల్టేజ్, ట్రాన్స్‌ఫార్మర్ల నిర్వహణ, సిబ్బంది కొరత తదితర సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

### పామాయిల్ తోటలకు సాగునీరు అందక రైతుల ఆందోళన

సమావేశంలో నారాయణపురం సబ్‌స్టేషన్ పరిధిలోని అక్షితాపురం, నారాయణపురం, జమ్ముగూడెం తదితర గ్రామాలకు చెందిన రైతులు తమ సమస్యలను వివరించారు. రైతు కాసాని చంద్రమోహన్ మాట్లాడుతూ తమ ప్రాంతంలో వందలాది ఎకరాల్లో పామాయిల్ తోటలు సాగవుతున్నాయని, ఈ పంటకు నిరంతర సాగునీటి అవసరం ఉంటుందని తెలిపారు. అయితే విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయాలు ఏర్పడటం, లో-వోల్టేజ్ సమస్యల కారణంగా మోటార్లు సక్రమంగా పనిచేయకపోవడంతో తోటలకు నీరు అందడం లేదని వాపోయారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉండటంతో పామాయిల్ తోటలు ఎండిపోయే ప్రమాదం ఉందని, వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.

### సిబ్బంది కొరతతో సమస్యల పరిష్కారంలో జాప్యం

విద్యుత్ శాఖలో సిబ్బంది కొరత తీవ్రంగా ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్కో లైన్‌మెన్‌కు నాలుగు నుంచి ఐదు ఫీడర్ల బాధ్యతలు అప్పగించడంతో ఏదైనా లోపం తలెత్తితే వెంటనే స్పందించే పరిస్థితి లేదన్నారు. విద్యుత్ తీగలు తెగిపోవడం, ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతినడం వంటి సమస్యలు వచ్చినప్పుడు వాటి మరమ్మతులకు రోజుల తరబడి సమయం పడుతోందని తెలిపారు. వినాయకపురం వంటి ప్రాంతాల్లో తగిన సిబ్బంది లేకపోవడం వల్ల విద్యుత్ వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో సంబంధిత అధికారులకు ఫోన్ చేసినా స్పందన లేకపోవడం బాధాకరమని అన్నారు.

### అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయాలని డిమాండ్

వ్యవసాయ అవసరాలు పెరగడంతో ప్రస్తుతం ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లపై అధిక లోడ్ పడుతోందని రైతులు వివరించారు. ఫలితంగా ట్రాన్స్‌ఫార్మర్లు తరచూ కాలిపోవడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోతోందన్నారు. అవసరమైన ప్రాంతాల్లో తాత్కాలికంగా 100 కేవీఏ సామర్థ్యం గల అదనపు ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేసి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. అలాగే ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ భద్రతా చర్యల్లో భాగంగా ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. కొత్త వ్యవసాయ కనెక్షన్ల మంజూరులోనూ జాప్యం జరుగుతోందని, వాటిని త్వరితగతిన మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

### సీజీఆర్ఎఫ్ సేవలపై వినియోగదారులకు అవగాహన

సమావేశంలో భాగంగా సీజీఆర్ఎఫ్ సభ్యులు విద్యుత్ వినియోగదారులకు అవగాహన కల్పించారు. మీటర్ల లోపాలు, అధిక బిల్లులు, వోల్టేజ్ హెచ్చుతగ్గులు, ట్రాన్స్‌ఫార్మర్ సమస్యలు, కొత్త కనెక్షన్ల జాప్యం, విద్యుత్ సరఫరా అంతరాయాలు వంటి అంశాలపై ముందుగా సంబంధిత విద్యుత్ అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. అక్కడ పరిష్కారం లభించని పక్షంలో సీజీఆర్ఎఫ్‌ను ఆశ్రయించి తమ సమస్యలను లిఖితపూర్వకంగా తెలియజేయవచ్చని వివరించారు.

### 45 రోజుల్లో పరిష్కారానికి చర్యలు

రైతులు, వినియోగదారులు సమర్పించిన వినతిపత్రాలను స్వీకరించిన సీజీఆర్ఎఫ్ అధికారులు సమస్యల తీవ్రతను అంగీకరించారు. నిబంధనల ప్రకారం వినియోగదారుల ఫిర్యాదులను నిర్ణీత గడువులోగా పరిష్కరించడం స్థానిక అధికారుల బాధ్యత అని స్పష్టం చేశారు. రైతులు ఇచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి పరిష్కరించాలని స్థానిక ఏడీఈ, ఏఈలకు ఆదేశించారు. అవసరమైన చోట అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయడం, లో-వోల్టేజ్ సమస్యలను తగ్గించడం, సిబ్బంది కొరతపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడం వంటి చర్యలు చేపడతామని తెలిపారు. అదేవిధంగా వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కారానికి ఎలాంటి ఫీజులు లేదా న్యాయవాది అవసరం లేదని, ఫోరంకు వచ్చిన ఫిర్యాదులను 45 రోజులలోగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఫోరం నిర్ణయంతో అసంతృప్తి ఉంటే విద్యుత్ ఒంబుడ్స్‌మన్‌ను ఆశ్రయించే అవకాశం కూడా ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ స్థానిక అధికారులు, సిబ్బంది, రైతులు, వినియోగదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రైతుల సమస్యలపై అధికారులు సానుకూలంగా స్పందించి త్వరితగతిన పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని హామీ ఇవ్వడంతో సమావేశం ముగిసింది.

## వరి లో సన్న రకాలను సాగు చేయాలి రైతులు

**హుస్నాబాద్ జూన్ 04 ప్రజా తీర్పు**



వరి సన్న రకాలను సాగు చేయాలని వ్యవసాయ విస్తరణ అధికారి స్వామి అన్నారు. గురువారం మడద గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో వ్యవసాయ విస్తరణ అధికారి స్వామి రైతులకు వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించారు. ఎల్ నినో ప్రభావం వల్ల వానకాలం పంటల సాగు, ఆరుతడి పంటల గురించి వివరించారు. మార్కెట్ లో డిమాండ్ ఉన్న వరి సన్న రకాలను సాగు చేయాలని తెలియచెప్పారు. అలాగే వానకాలం ఎరువుల యాజమాన్యం,ఆయిల్ పామ్ సాగు సబ్సిడీ వివరాలు రైతులకు వివరించారు.పంట వ్యర్థాలను కాల్చడం వల్ల నష్టాలు తెలిపి, పంట వ్యర్థాలను నేలలో కలియదున్నడం వల్ల నేల గుళ్ళ బారి, సేంద్రియ కర్బనశీ నేలలో పెరుగుతుందని తెలిపారు. పచ్చిరొట్ట విత్తనాలు, జీలుగ, జనుము 50 శాతం సబ్సిడీ తో అందుబాటులో ఉన్నాయని అన్నారు. రైతులు పచ్చిరొట్ట ఎరువులు నేలలో దున్నితే నేల సారం పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రమేష్, సర్పంచ్ బంటు సంపత్, ఉప సర్పంచ్ బూడిద శ్రీనివాస్, పంచాయతీ సెక్రటరీ వనిత, వార్డు సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రత పాటించాలి

**హుస్నాబాద్ జూన్ 04 ప్రజా తీర్పు**



ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని మునిసిపల్ చైర్మన్ దండి లక్ష్మి అన్నారు.హుస్నాబాద్ పట్టణంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 1,10,12,14,20 వార్డులలో ఆయా వార్డు కౌన్సిలర్ల ఆధ్వర్యంలో వార్డు సభ లు ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా పురపాలక సంఘ చైర్పర్సన్ దండి లక్ష్మి హాజరయ్యారు. వార్డ్ సభలు నిర్వహించిన అనంతరం రోడ్ లు శుభ్రపరచడం, డ్రైనేజీలు క్లీన్ చేయడం, స్ప్రే చేయించడం, బ్లీచింగ్ చల్లించడం లాంటి కార్యక్రమాలు చేశారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ.... పట్టణ ప్రజలందరూ వ్యక్తిగత శుభ్రత తో పాటు పట్టణ పరిశుభ్రత కోసం భాగస్వాములు కావాలని, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్ ప్రకారం చెత్తను నాలుగు రకాలుగా వేరు చేసి పురపాలక సంఘ వాహనానికి అందించాలని కోరారు. వార్డ్ సమస్యలు ఉంటే తమ దృష్టి కి తీసుకొని రావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ మల్లికార్జున్ , వైస్ చైర్పర్సన్ చిత్తారి పద్మ, కౌన్సిలర్స్ చెన్నబోయిన అనూష ,సావుల మంజుల , కేశవేని రమేష్ , మున్సిపల్ అధికారులు,జవాన్ లు మెప్మా రిసోర్స్ పర్సన్స్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ఓటర్ మ్యాపింగ్ ను ప్రతి ఒక్కరూ చేయించుకోవాలి

- ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్
- 31వ డివిజన్ ఖాన్ పురలో ఎస్ఐఆర్ పై ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) జూన్ 04**




భారత ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఎస్ఐఆర్ ఓటర్ మ్యాపింగ్ ను ప్రతి ఒక్క పౌరుడు విధిగా చేయించుకోవాలని, ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ పిలుపునిచ్చారు. ఎంఐఎం పార్టీ అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు గురువారం నగరంలోని 31వ డివిజన్ పరిధిలో ఖాన్ పురలో ఎస్ఐఆర్ ప్రక్రియపై ఓటర్ మ్యాపింగ్ చేయించుకోవాల్సిన ఆవశ్యకతపై, ర్యాలీ ద్వారా డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించారు. వర్షం పడుతున్నప్పటికీ కూడా లెక్కచేయకుండా ఎస్ఐఆర్ ప్రక్రియపై ఓటర్ మ్యాపింగ్ పై ప్రజలకు అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ నేటి నుండి రాబోయే జూన్ 24వరకు ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియపై ఎస్ఐఆర్ ఆవశ్యకతపై నగరంలోని దాదాపు అన్ని డివిజన్లలో డోర్ టు డోర్ అవగాహన కార్యక్రమాలను, ర్యాలీ ద్వారా, పాదయాత్రల ద్వారా నిర్వహిస్తామని వెల్లడించారు. దీంతోపాటు కరీంనగర్ దారుస్సలామ్ లో ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియపై ఉదయం 10గంటల నుండి రాత్రి 9గంటల వరకు హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. కుల, మతాలకతీతంగా ప్రజలందరూ ఎస్ఐఆర్ ఓటర్ మ్యాపింగ్ ను చేయించుకోవాలని కోరారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే కరీంనగర్ ఎంఐఎం కార్యాలయం దారుస్సలాంలో సలహాలు, సూచనలు, సహాయాన్ని అందించడానికి ఎంఐఎం పార్టీ వాలంటీర్లు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో పాటు భూపాలపల్లి జిల్లాకు ఎస్ఐఆర్ కార్యక్రమ ఎంఐఎం పార్టీ ప్రతినిధిగా పెద్ద గురుతరమైనటువంటి బాధ్యతతో తనను నియమించిన ఎంఐఎం పార్టీ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీకి గులాం అహ్మద్ కృతజ్ఞతలు తెలిపారు. నగరంలో పూర్తిస్థాయిలో ప్రతి ఒక్క పౌరుడిని ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియలో పాల్గొనే విధంగా విస్తృతంగా ఎంఐఎం పార్టీ ద్వారా తమ అధినేత అసదుద్దీన్ ఒవైసీ ఆదేశాల మేరకు ప్రచారం నిర్వహించి తీరుతామన్నారు. ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియలో పాల్గొని ఓటు మ్యాపింగ్ చేయించుకోకుంటే ఓటు హక్కు కోల్పోయే ప్రమాదం ఉందని, ఒకవేళ ఓటు హక్కు కోల్పోతే భారత పౌరసత్వం రద్దుఅవ్వడంతో పాటు, బ్యాంకు ఖాతాలు ఫ్రీజ్ అవుతాయని, తమ తమ పేర్లపై ఉన్న ఆస్తులకు సంబంధించిన రిజిస్ట్రేషన్లు రద్దు అవుతాయని, ప్రభుత్వం వాటిని స్వాధీనం చేసుకునే అవకాశం ఉందన్నారు. జూన్ 14న ఆదివారం రోజున నగరంలోని గోదాం గడ్డ ప్రాంతంలో గల ఎస్బిఎస్ ఫంక్షన్ హాల్ లో సాయంత్రం 5గంటల నుండి రాత్రి 10గంటల వరకు ఎస్ఐఆర్ ఓటర్ మ్యాపింగ్ పై అవగాహన సదస్సు, ట్రైనింగ్ వర్క్ షాప్ ను నిష్ణాతులైన అబ్జర్వర్లతో సుమారు 1000మంది బిఎల్ఏ-2 వాలంటీర్లలకు ట్రైనింగ్ వర్క్ షాప్ ప్రోగ్రాం ఎంఐఎం పార్టీ ద్వారా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం కోకార్పొరేటర్ సయ్యద్ ఇబ్రహీం బియబాని మాజీ కార్పొరేటర్ ఆరిఫ్ అహ్మద్ డివిజన్ కమిటీ అధ్యక్షులు తాజుద్దీన్ సలీం ప్రధాన కార్యదర్శి యూసుఫ్ నాయకులు అఫ్జల్ వలి పాషా ఉద్దీన్ డివిజన్ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## లింకు రోడ్లను బీటీ రోడ్డుగా మార్చడానికి అంచనాల తయారీ

**(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) జూన్04**

తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు లక్ష్మణ్ కుమార్ గారి ఆదేశాల మేరకు ఏడుమోటలపల్లి నుండి నంచర్ల మీదుగా రంగాదాములపల్లి వరకు మద్దులపల్లి తండా నుండి పెగడపల్లి వరకు మద్దులపల్లి తండా నుండి వెంగళాయిపేట్మీదుగా లింగాపూర్ వరకు తండాల నుండి వివిధ గ్రామాలకు పూర్వంలో ఉన్న లింకు రోడ్లను పూర్తి చేయడానికి ట్రైబల్ ఏఈ గారి ద్వారా అంచనాలు పంపించడానికి ఈరోజు ట్రైబల్ ఏ ఈ ఈ మాధురి పంచాయతీ రాజ్ డి ఈ ఈ అశ్విన్ గారితో కలిసి మొత్తం రోడ్లు పరిశీలించడం జరిగింది ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కడారి తిరుపతి నంచర్ల ఉపసర్పంచ్ ఎడ్ల శ్యాం సుందర్ రెడ్డి మండల నాయకులు పూసల తిరుపతి లింగంపల్లి మహేష్ అల్లూరి సత్యనారాయణ రెడ్డి రవి నాయక్ పలువురు నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా వివేకానంద నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు జన్మదిన వేడుకలు

**వివేకానంద నగర్,జూన్ 04(ప్రజాతీర్పు)**

శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు జన్మదిన సందర్భంగా వృద్ధి బ్యాంక్వెట్ హాల్ బాలకృష్ణనగర్ కూకట్పల్లి నందు మాజీ కార్పొరేటర్లు జూపల్లి సత్యనారాయణ , గొట్టుముక్కల వెంగళరావుగారు,మందాడి శ్రీనివాసరావు , తూము శ్రవణ్ కుమార్ , ఆవుల రవీందర్ రెడ్డి , నవత రెడ్డి , సాయిబాబా , ముద్దాపురం నరసింహ యాదవ్ కూకట్పల్లి నియోజకవర్గం కోఆర్డినేటర్ సతీష్ అరోరా గౌసుద్దీన్ స్థానిక నాయకులతో కలసి కేక్ కట్ చేసిన మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు .మాజీ కార్పొరేటర్ రంగా రావు .నా జన్మదిన సందర్భంగా నాకు శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ కార్పొరేటర్లకు బీఆర్ఎస్ పార్టీ నాయకులకు, వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులకు, మహిళ నాయకురాలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గొట్టుముకుల పెద్ద భాస్కర్ రావు,భద్రయ్య, ఆంజనేయులు, లక్ష్మీనారాయణ, సంతోష్, ప్రభాకర్, తులసీరావు, ఆనంద్‌రావు పాల్గొన్నారు.

## పిల్లల భద్రత భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుని మాసాయిపేట మండల కేంద్రంలో నూతనంగా మరో ప్రైమరీ లో స్కూలు ఏర్పాటు చేయాలి

- ఎన్ హెచ్ హైవే 44 రోడ్డు దాటి వెళ్లాలంటే చిన్నపిల్లలకి ఇబ్బందికరంగా ఉంది.
- ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మాసాయిపేట యాదగిరి మాదిగ.

**( వంజరపు ఎల్లం ప్రజాతీర్పు ప్రతినిధి మాసాయిపేట్ ) జూన్ 4**



మెదక్ జిల్లా మాసాయిపేట మండల కేంద్రంలో ప్రైమరీ, స్కూల్ హై స్కూల్ ఊర్లో ఉండడంతో రోడ్డు ఇరువైపులా ఉన్న చదువుకునే విద్యార్థులు ఐదో తరగతి వరకు ఉన్న పిల్లలకు నేషనల్ హైవే 44 రోడ్డుతో పొంచి ఉన్న ప్రమాదం తల్లిదండ్రులు పిల్లలను స్కూల్ పంపించి పనికి సమయాల్లో తేడా ఉండడంతో తల్లిదండ్రులు అందుబాటులో లేకపోవడం దీంతో పిల్లలే రోడ్డు దాటుతూ లేదా బ్రిడ్జి మార్గంలో వెళ్లడంతో వాహనాలు రావడంతో పిల్లలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని దరిపల్లి రూట్ లో ఉన్న బ్రిడ్జి నుండి వెళ్లాలంటే వర్షాకాలం నీటి నిల్వ ఉంటుందని ఈ రకంగా వెళ్దామన్నా పిల్లలకు ఇబ్బందికరంగా ఉంది కాబట్టి తక్షణమే ప్రైమరీ స్కూల్ ఏర్పాటు చేయాలని యాదగిరి మాదిగ తెలిపారు. రోడ్డు ఇరవైపులా పిల్లల విద్యను భద్రత దృష్టిలో పెట్టుకొని తక్షణమే నూతన ప్రైమరీ స్కూల్ ఏర్పాటు చేసి పిల్లలకు విద్య అందించాలని డిమాండ్ చేశారు.



## నగునూరి రమేష్ చారీకి విశ్వకర్మ లెజెండ్ అవార్డు

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) జూన్ 4**

కరీంనగర్ చింతకుంటకు చెందిన నగునూరి రమేష్ చారీ కి విశ్వకర్మ లెజెండ్ అవార్డు -2026 దక్కింది. విశ్వకర్మ నాలెడ్జి సెంటర్ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా హైదరాబాద్ బాగ్ లింగంపల్లి లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రశీలో నిర్వహించిన ప్రత్యేక ప్రోగ్రాంలో నగునూరి రమేష్ చారీ కి విశ్వకర్మ లెజెండ్ అవార్డును ప్రధానం చేశారు. విశ్వకర్మ నాలెడ్జి సెంటర్ వ్యవస్థాపకులు విశ్వనాథుల పుష్ప గిరి , కమిటీ సభ్యులు, ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఏసిపి కిరణ్ కుమార్ అడిషనల్ కలెక్టర్ వెంకటచారీ చేతుల మీదుగా నగునూరి రమేష్ చారి ఈ పురస్కారం అందుకున్నారు. ఈ అవార్డు దక్కిన సందర్భంగా రమేష్ చారి విశ్వకర్మ లెజెండ్ అవార్డు రావడం గర్వంగా, సంతోషం గా ఉందన్నారు. "భారతదేశం లోనే కరీంనగర్ సిల్వర్ పిలిగ్రీ హ్యాండీక్రాఫ్ట్ కళకు ఓ ప్రత్యేక గుర్తింపు ఉందని, ఆ దిశలోనే ఈ కళ ను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గుర్తించి , ప్రోత్సహించారన్నారు. ఈ అవార్డు తన పట్ల మరింత బాధ్యతను పెంచిందని , విశ్వకర్మల అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.



# కరెంటు షాకుతో గేదె మృతి

**బీర్పూర్ జూన్ 4(ప్రజాతీర్పు)**

బీర్ పూర్ మండల కేద్రంలో ఈ రోజు ఉదయం మేత కొరకు వెళ్లిన గ్రామానికి చెందిన కొల్లూరి మల్లేశం కు చెందిన గేదె విద్యుత్తు టాన్సుపర్మర్ కంచె కు తగిలి మృతి చెందగా సంఘటన స్థలాన్ని విద్యుత్ ఎ ఈ శ్రీనివాస్ లైన్ మెన్ సతీష్ అసిస్టెంట్ లైన్ మెన్ శేకర్ సర్పంచ్ ఎలమట్ల హరీష్ ఉప సర్పంచ్ జితేందర్ వార్డు సభ్యులు మల్లేశం భూమేష్ సుబాస్ తదితరుఉన్నారు



# కీ.శే. కొంగర మధునమ్మ కుటుంబానికి పెర్క శ్యామ్ పరామర్శ

**(దుర్గం నగేష్, ప్రజా తీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్) జూన్ 4**

ఐఎన్‌టీయూసీ ఓసీపీ-3 పిట్ కార్యదర్శి కొంగర రవీందర్ గారి తల్లి కీ.శే. కొంగర మధునమ్మ ఇటీవల పరమపదించగా, బాధిత కుటుంబాన్ని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) నాయకులు పెర్క శ్యామ్ గురువారం పరామర్శించారు. కొలనూర్ గ్రామంలోని వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన పెర్క శ్యామ్, కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. మధునమ్మ మరణం కుటుంబానికి తీరని లోటని పేర్కొంటూ, ఈ క్లిష్ట సమయంలో కుటుంబ సభ్యులు మనోధైర్యంతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి అక్రమ్, ఐఎన్‌టీయూసీ ఆర్జీ-2 ఏరియా ఉపాధ్యక్షుడు, 14వ డివిజన్ కార్పొరేటర్ బనావత్ శంకర్ నాయక్, ఐఎన్‌టీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు మేకల సతీష్, ఐఎన్‌టీయూసీ సీనియర్ నాయకుడు నారగోని దశరథం గౌడ్, ఆర్జీ-2 బ్రాంచ్ కార్యదర్శి ఆకుల రాజయ్య, సింగరేణి కార్మిక నాయకులు చెవి కృష్ణ, సలిగామ మల్లేష్, శనిగారపు నాగేశ్వరరావు, తోకల సమ్మయ్య, వాసాల అశోక్, మేకల శ్రీనివాస్, ఇట్ల శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ నాయకుడు హరిహర తదితరులు పాల్గొన్నారు. మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని భరించే శక్తిని ప్రసాదించాలని నాయకులు ప్రార్థించారు.




# నందు పల్లి గ్రామంలో "ఏక్ పెడ్ మాకే నామ్" కార్యక్రమంలో సర్పంచ్ దేశపాగ నరసింహ

**(వై యాదగిరి ప్రజాతీర్పు మహేశ్వరం రిపోర్టర్) జూన్ 04**

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని అంతుపల్లి గ్రామంలో.. (ఏక్ పెడ్ మాకే నామ్) అనే కార్యక్రమంలో భాగంగా.. అమ్మ పేరిట మొక్కలు నాటడం జరిగింది అనంతరం గ్రామంలో.. పరిశుభ్రతపై అవగాహన తెలుపుతూ తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా ఉండాలని తెలియపరిచారు ఈ యొక్క కార్యక్రమం..ఈ కార్యక్రమం సందర్భంగా సర్పంచ్ దేశపాగ నర్సింహా, ఉప సర్పంచ్ షేక్ ఎజాస్, వార్డు మెంబెర్ రంగుల యాదమ్మ, కల్వకోల్ మహేందర్, ఎంపీపీస్ పి . నిరంజన్ సార్, అంగన్వాడీ టీచర్ కే . కవిత, రంగుల రవీ, షమీమ్, కొమ్మ రవి, కర్రే అంజయ్య, దేశపాగ పోచయ్య, అందరూ కలిసి చెట్లు నాటి "ఎక్ పెడ్ మాకే నామ్ " అనే కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# పారిశుధ్య ప్రణాళికలు, రైతులకు పంట మార్పిడి అవగాహన సదస్సు

**బీర్‌పూర్, జూన్ 04 (ప్రజా తీర్పు )**

బీర్ పూర్ మండలంలోని బీర్ పూర్, నరసింహులపల్లి, తుంగూర్, కండెనకుంట గ్రామాలలో గురువారం ప్రత్యేక గ్రామసభలు నిర్వహించారు. తుంగూర్ లో జరిగిన సభకు జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్. లత హాజరు కాగా, బీర్ పూర్ లో జరిగిన సభలో మండల ప్రత్యేక అధికారి బి. ప్రకాష్, జిల్లా పశు వైద్య శాఖ అధికారి పాల్గొన్నారు. ఈ సభల్లో రాబోయే వర్షాకాలాన్ని పురస్కరించుకుని ముందస్తు పారిశుధ్య ప్రణాళికలు, ఎల్‌నినో ప్రభావ పరిస్థితుల్లో రైతులు చేపట్టాల్సిన ప్రత్యామ్నాయ పంట మార్పిడి విధానాలపై అవగాహన కల్పించారు. వీటితో పాటు ఘన వ్యర్థాల నిర్వహణ రూల్స్, రోడ్డు భద్రత, విపత్తు నిర్వహణ, మరియు మహిళల రక్షణ వంటి పలు కీలక అంశాలపై ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమాల్లో అన్ని శాఖల మండల స్థాయి అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# కలిసి పని చేద్దాం.. కాషాయ జెండా ఎగరేద్దాం

- క్షేత్రస్థాయి నుంచి పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలి
- ఎమ్మెల్సీ మల్క కొమరయ్య
- తెలంగాణలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమేనని ధీమా

**( దుర్గం నగేష్, ప్రజా తీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్), జూన్ 4:**





ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేస్తే తెలంగాణలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఎమ్మెల్సీ మల్క కొమరయ్య అన్నారు. పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలంలోని విజయ ఫామ్ హౌస్‌లో నిర్వహిస్తున్న 48 గంటల పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ శిక్షణా తరగతుల్లో గురువారం ఆయన పాల్గొని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి శిక్షణా కార్యక్రమంలో ఎమ్మెల్సీ మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి కార్యకర్తలే వెన్నెముకలని పేర్కొన్నారు. క్షేత్రస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్త ప్రజల్లోకి వెళ్లి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందని, అవినీతి రహిత పాలన, సమర్థవంతమైన పరిపాలన కారణంగానే కేంద్రంలో వరుసగా మూడోసారి బీజేపీ అధికారంలోకి వచ్చిందన్నారు. దేశ రక్షణ, ఆర్థికాభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో మోదీ ప్రభుత్వం దేశ ప్రజల విశ్వాసాన్ని చూరగొందని తెలిపారు.

### తెలంగాణలో అనుకూల వాతావరణం

తెలంగాణలో బీజేపీకి అనుకూల పరిస్థితులు నెలకొన్నాయని ఎమ్మెల్సీ పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం పేరుతో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందని ఆరోపించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే బాటలో నడుస్తోందని విమర్శించారు. రాష్ట్రానికి స్పష్టమైన అభివృద్ధి దృష్టి, కార్యాచరణ లేకపోవడంతో ప్రజలు తీవ్ర నిరాశలో ఉన్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న నిధులకు సైతం రాష్ట్ర ప్రభుత్వం తగిన మ్యాచింగ్ గ్రాంట్లు ఇవ్వలేని పరిస్థితి నెలకొందని, ఆర్థిక నిర్వహణలో వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ఉద్యోగులకు సకాలంలో జీతాలు చెల్లించలేని పరిస్థితి ఏర్పడటం కాంగ్రెస్ ప్రభుత్వ పాలనా వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు.

### ప్రజాక్షేత్రంలోకి వెళ్లాలి

రాష్ట్రంలో నెలకొన్న రాజకీయ పరిస్థితులను పార్టీ శ్రేణులు సద్వినియోగం చేసుకోవాలని మల్క కొమరయ్య సూచించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు సమర్థవంతంగా వివరించగలిగితే వచ్చే ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడం సులభమవుతుందని అన్నారు. మహిళలు మరింత చురుకుగా పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనాలని, మహిళా సాధికారతకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. కార్యకర్తలంతా ఐక్యంగా పనిచేస్తే రానున్న ఎన్నికల్లో విజయాన్ని సాధించి తెలంగాణలో కాషాయ జెండా ఎగరవేయగలమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళా మోర్చా నాయకులు, యువ మోర్చా కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# హమాలీల కూలీ రేట్లు పెంచాలి

- జూన్ 10లోపు సమస్య పరిష్కారానికి డీసీఎల్ సూచన
- దుకాణాల వారీగా హమాలీల కేటాయింపు పూర్తి

**గోదావరిఖని జూన్ 4,( ప్రజా తీర్పు)**

గోదావరిఖని కూరగాయల మార్కెట్‌లో పనిచేస్తున్న హమాలీలకు కూలీ రేట్లు పెంచాలని జిల్లా లేబర్ కమిషనర్ (డీసీఎల్) సూచించినట్లు కరీంనగర్ జిల్లా హమాలీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు, ఏఐటీయూసీ నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.ఏ. గౌస్ తెలిపారు. గురువారం గోదావరిఖని కూరగాయల మార్కెట్‌లో హోల్‌సేల్ వ్యాపారులకు దుకాణాల వారీగా హమాలీల కేటాయింపునకు సంబంధించిన పేర్ల జాబితాను అందజేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. హమాలీల కూలీ రేట్ల పెంపు కోసం గత కొన్ని సంవత్సరాలుగా యూనియన్ ఆధ్వర్యంలో నిరంతర పోరాటం కొనసాగుతున్న నేపథ్యంలో, జిల్లా లేబర్ కమిషనర్ సమక్షంలో హోల్‌సేల్ వ్యాపారులతో పలుమార్లు చర్చలు జరిగాయని తెలిపారు. ఈ చర్చల ఫలితంగా దుకాణాల వారీగా హమాలీల కేటాయింపు ప్రక్రియ పూర్తయిందని పేర్కొన్నారు. కూలీ రేట్ల పెంపు అంశంపై హోల్‌సేల్ వ్యాపారులు, హమాలీ యూనియన్ ప్రతినిధులు పరస్పర చర్చల ద్వారా జూన్ 10లోపు అంగీకారానికి వచ్చి సమస్యను పరిష్కరించుకోవాలని డీసీఎల్ సూచించారని వెల్లడించారు. నిత్యావసర వస్తువుల ధరలు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో హమాలీల జీవన వ్యయం కూడా అధికమైందని, అందుకు అనుగుణంగా కూలీ రేట్లను పెంచేందుకు వ్యాపారులు సానుకూలంగా స్పందించాలని గౌస్ కోరారు. హమాలీల సంక్షేమం, జీవన భద్రత కోసం యూనియన్ నిరంతరం కృషి చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు కండె లక్ష్మయ్య, రాంచందర్, జానీ మియా, గాలిపెల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# గిరి ప్రదక్షిణలో గ్యాంగ్ రేప్..

తమిళనాడులోని ప్రముఖ పుణ్యక్షేత్రం తిరువణ్ణామలై (అరుణాచలం)లో దారుణాలు చోటుచేసుకున్నాయి. గిరి ప్రదక్షిణకు వచ్చిన ఇద్దరు యువతులపై ఒక ముఠా సామూహిక అత్యాచారానికి పాల్పడింది. ఈ దారుణానికి పాల్పడిన ముఠాలోని 8 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. అందులో ఒకరు మైనర్ కూడా ఉన్నాడు. వేర్వేరుగా జరిగిన ఈ ఘటనల వివరాలిలా ఉన్నాయి. తమిళనాడులోని ధర్మపురికి చెందిన ఒక వివాహిత గత నెల 30న తన స్నేహితులతో కలిసి గిరి ప్రదక్షిణకు వచ్చింది. ప్రదక్షిణ పూర్తయిన తర్వాత వీరితో వచ్చిన వారు ముందు వెళ్లగా, పెద్ద కోలాపాడి వద్ద ఆమె, మరో స్నేహితుడు వాహనం ఆపి మాట్లాడుకుంటుండగా, మారణాయుధాలతో వచ్చిన ఒక ముఠా వారిని బెదిరించింది. తర్వాత వారిని అటవీ ప్రాంతానికి తీసుకువెళ్లింది. వివాహితపై ఆ దుండగులు సామూహిక లైంగిక దాడికి పాల్పడ్డారు.

# అధికారుల నిర్లక్ష్యం వల్లే ప్రభుత్వ ఖజానాకు గండి

- కమిషన్ల కొరకే, అద్దె భవనాలకు ప్రాధాన్యత
- భవనానికి అద్దె చెల్లిస్తూ ఇంకో భావనానికి అద్దె చెల్లించడానికి సిద్ధమవుతున్న అధికారులు

**సిద్దిపేట జిల్లా, జూన్ 4 (ప్రజా తీర్పు)**

తెలంగాణ రాష్ట్రంలో, మహాత్మ జ్యోతిబాపూలే బిసి గురుకుల పాఠశాల కళాశాల డిగ్రీ కళాశాలలో, కార్పోరేట్ విద్యాసంస్థలకు దీటుగా విద్యను అందించిన ఘనత బీసీ గురుకులాలకే దక్కింది,,, ఎంతయితే విద్యను అందించడంలో ముందు ఉందో,, ప్రభుత్వ భవనాలు నిర్మించడానికి చర్య తీసుకోవడంలో అంతే విఫలమైంది,, ఇలా ఎందుకు జరుగుతుంది? గురుకుల పాఠశాల కళాశాల డిగ్రీ కళాశాలలను ప్రైవేటు భవనములలో నిర్వహించడానికి అదిక అద్దెలు చెల్లించడానికి, అత్యుత్సాహం చూపుతున్న అధికారుల నిర్లక్ష్యం వలన ప్రభుత్వ ఖజానాకు గండి పడుతున్నట్టు తెలుస్తుంది, ఉమ్మడి మెదక్ జిల్లాలో ఉన్నటువంటి ఎం జె పి విద్యాసంస్థలు, చాలావరకు ప్రైవేటు భవనములలో అధిక అద్దెలు చెల్లిస్తూ నిర్వహిస్తున్నారు ఎందుకోసం? ఉదాహరణకు, హుస్నాబాద్ లో నిర్వహిస్తున్న బాలికల గురుకుల పాఠశాలలో 400 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్న, అద్దె భవనంలో కొనసాగుతున్నారు , (ప్రభుత్వ భవనం నిర్మాణంలో ఉన్నప్పటికీ ) లక్షలు లక్షలు అద్దె చెల్లిస్తూ,, గొల్లపల్లి, బాలుర పాఠశాలను జూనియర్ కళాశాలను, కొండపాక లోని మెదక్ ఇంజనీరింగ్ కాలేజ్ లో అధిక అద్దె, చెల్లిస్తూ నిర్వహిస్తున్నారు,, దుబ్బాక మండలం హబ్సిపూర్ లో నిర్వహిస్తున్న ఎం జె పి, బాలుర గురుకుల పాఠశాల లో 420 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు, అధిక అద్దె చెల్లిస్తూ ప్రైవేటు భవనంలో, పాఠశాలను నిర్వహిస్తున్నారు, నారాయణరావుపేట, బాలుర గురుకుల పాఠశాలను సిద్దిపేటలో గల ఎల్లంకి ఇంజనీరింగ్ కాలేజీలో అధిక అద్దెని చెల్లిస్తూ, నిర్వహిస్తున్నారు, ఇలా చెప్పుకుంటూ పోతే,,,,,ఎన్నో,,, అద్దె భవనాల కోసం,, భవనాల యజమానులతో సంప్రదింపులు జరిపే, ఉత్సాహంతో ఉన్న ఉన్నతాధికారులు పక్కా వసతి గృహాల నిర్మాణం పై ఎందుకు ఉత్సాహం చూపడం లేదు? ఒక్కొక్క పాఠశాల, కళాశాలకు కి ఒక్కొక్క నెలకి లక్షల లక్షలు అద్దె చెల్లిస్తున్న ఉన్నతాధికారులు, బాధ్యతాయుతంగా వ్యవహరిస్తే, రెండు సంవత్సరాలు చెల్లించే అధిక అద్దెతో ఒక పక్క భవనాన్ని నిర్మించవచ్చు,,, ఇలా అధిక అద్దెలు చెల్లించుకుంటూ పోతే ప్రజాధనం వృధా అవుతుంది,, విలీనమైన కాలేజీలను రకరకాల సౌకర్యాల పేరుతో, అద్దె భవనంలో కొనసాగుతున్నటువంటి కళాశాలలను, మరొక్క అద్దె భవనంలోకి మార్చాలనుకోవడంలో ఆంతర్యం ఏమిటో? భవన యజమానులు ఇచ్చే కమిషన్లకు కక్కుర్తి పడా? ఇక్కడ ప్రజలకి అర్థం కాకుండా ఉంది, ప్రజాధనం వృధా అవుతుంది అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, ఆగమేగాలపైన యుద్ధ ప్రాతిపదికన,అద్దె చెల్లిస్తున్న భవనాలను వదిలి,, ఇంకో ప్రదేశంలో ఇంకో ప్రైవేటు భవనంలోకి మారాలి అనుకోవడంలో, ఆ ప్రైవేట్ వ్యక్తికి లాభం చేకూర్చాలన్న అత్యుత్సాహం ఏమిటో? భవన యజమానులు ఇచ్చే కమిషన్లకు కక్కుర్తి,పడా? విద్యార్థులకు రక్షణ లేకున్నా సౌకర్యాలు లేకున్నా ఆ భవనంలోకి మారాలి అనే అత్యుత్సాహం ఏమిటో?,వర్గల్ లో ఉన్నటువంటి, బాలికల, పాఠశాల జూనియర్ కళాశాల, మహిళ డిగ్రీ కళాశాల, లు, అద్దె భవనంలోనే నిర్వహిస్తున్నారు, జగదేకపూర్ కు సంబంధించిన పాఠశాల జూనియర్ కళాశాలను , వర్గల్లో నిర్వహిస్తున్నారు.

**- పూర్తి వివరాలు రేపటి సంచికలో**

# ఖేతిబచావో అభియాన్ కార్యక్రమం రైతులకు అవగాహనా కార్యక్రమం

### రైతులు అధికంగా ఎరువులు వాడవద్దు.డాక్టర్. టి భరత్

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు టేకులపల్లి) జూన్ 04**



టేకులపల్లి :కృషి విజ్ఞాన కేంద్రం భద్రాద్రి కొత్తగూడెం వారు భారత ప్రభుత్వం మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 30 రోజుల (జూన్ 1 నుండి 30, 2026 వరకు) ఖేతి బచావో అభియాన్ కార్యక్రమం లో భాగంగా మట్టి పరీక్షా మరియు సమతుల్య ఎరువుల వినియోగం అనే కార్యక్రమాన్ని టేకులపల్లి మండలం చంద్రు తండా గ్రామం అంబేద్కర్ నగర్ లో జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. టి. భరత్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రైతులు పోటీతత్త్వంతో మోతాదుకు మించి ఎరువులను వాడకం చెయ్యడం వలన భూసారం తగ్గిపోతుందని తెలియపరిచారు. కావున రైతులు జాగృతులయ్యి విచక్షనతో ఎరువుల వినియోగన్ని చేపట్టాలని, రైతులు ప్రతి ఒక్కరు మట్టి పరీక్షా చేయించుకోవాలి కోరటం జరిగినది. అలాగే రైతులు మార్కెట్ లో డిమాండ్ ఉన్న వరి రకాలు ముఖ్యంగా ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వావిద్యాలయం వారు విడుదల చేసిన రకాలను ఎంచుకొని సాగు చేసుకోవాలని చెప్పారు. అలాగే రైతులు కృషి విజ్ఞాన కేంద్రం ద్వారా వరిలో అందిస్తున్న రకాలు డబ్ల్యూ జి ఎల్ 44(సిద్ధి) అలాగే కె ఎన్ ఎమ్ 1638 పొంది అధికంగా దిగుబదులను సాధించాలని తెలిపారు. ఉద్యాన శాస్త్రవేత్త శివ మాట్లాడుతూ కృషి విజ్ఞాన కేంద్రం రైతుల కొరకు అందిస్తున్న సేవల గురించి తెలియపరుస్తూ రైతులు ప్రతి ఒక్కరు ఇంట్లోనే ప్రకృతి వ్యవసాయ విధానంలో కూరగాయలు పండించేకోవాలని కోరటం జరిగినది . అదేవిధంగా రైతులు ఒకే రకమైన పంటలను పండిస్తున్నారు. అందువలన ఇది రైతులకు కూడా గిట్టుబాటు కావడం లేదు. కనుక రైతులు ఉధ్యాన పంటలు ఆయిల్ పామ్, మునగ సాగు తీగజాతి కూరగాయల ద్వారా పంట మార్పిడి పాటించడం ద్వారా సుస్థిర ఆదాయాన్ని పొందటంతో పాటు నేలతల్లి ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవచ్చని కోరడం జరిగినది. టేకులపల్లి మండల వ్యవసాయ అధికారి ఎన్. అన్నపూర్ణ మాట్లాడుతూ ప్రతి ఒక్క రైతు ఫార్మర్స్ రిజిస్ట్రీ చేయించుకోవాలని అలాగే పచ్చిరొట్ట పైర్లను వేసుకోవాలని కోరటం జరిగినది. ఈ కార్యక్రమంలొ సర్పంచ్ సంతోష, ఉప సర్పంచ్ అనిత, గ్రామా సెక్రటరీ మోతిలాల్, అటవీ శాఖ అధికారి లక్ష్మణ్, ప్రాధమిక పాఠశాల ఉపాధ్యాయులు బాలు మరియు 60 మంది రైతులు పాల్గొన్నారు

# కొనుగోలు కేంద్రంలో రైతుల నుండి వరి ధాన్యాన్ని వెంటనే తరలించాలి

- ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక.99 రోజుల కార్యాచరణ అదనపుకలెక్టర్ బిఎస్ లత బిఎస్



**బీర్‌పూర్, జూన్ 04 (ప్రజా తీర్పు)**

కొనుగోలు కేంద్రాలలో రైతుల నుండి సేకరించిన వరి ధాన్యాన్ని ఏరోజుకారోజు మిల్లులకు తరలించేలా అధికారులు తగిన చర్యలు చేపట్టాలని జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్. లత ఆదేశించారు. గురువారం ఆమె బీర్‌పూర్ మండల కేంద్రంతో పాటు మోతినగర్ గ్రామంలోని ప్యాక్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా పరిశీలించారు. అలాగే నరసింహులపల్లి, కందెనకుంట గ్రామాల్లోని ఐకేపీ కొనుగోలు కేంద్రాలను కూడా ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రాలలో జరుగుతున్న ధాన్యం కొనుగోలు ప్రక్రియను ఆమె ప్రత్యక్షంగా పరిశీలించి, అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. కేంద్రాలలో హమాలీలు తగిన సంఖ్యలో అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. ధాన్యం లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేసి, లారీలను ఆలస్యం చేయకుండా మిల్లులకు తరలించాలని ఆదేశించారు. ట్రక్ షీట్ నమోదు, ట్యాబ్ ఎంట్రీలు వంటి డాక్యుమెషన్ పనులను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని, ఎక్కడా పెండింగ్ ఉంచవద్దని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో పూర్తి పారదర్శకత పాటించాలని, రైతులకు సరైన సమాచారం అందించాలని లత పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు సమయంలో తేమ శాతం, నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పరిశీలించాలన్నారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఎటువంటి అవకతవకలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అకాల వర్షాలు వచ్చే ముప్పు ఉన్నందున కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు తార్పాలిన్లు తదితర ముందస్తు ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని సూచించారు.

### 99 రోజుల కార్యాచరణ వినతులను త్వరగా పరిష్కరించాలి

అనంతరం బీర్‌పూర్ మండలం తుంగూరు గ్రామంలో నిర్వహించిన 'ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక గ్రామసభలో అదనపు కలెక్టర్ బి.ఎస్. లత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 99 రోజుల ప్రణాళికా కార్యక్రమాల్లో ప్రజల నుండి వచ్చిన వినతులను అత్యంత పారదర్శకంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో బాధ్యతాయుతంగా పనిచేయాలని స్పష్టం చేశారు. ఈ సంయుక్త తనిఖీలు మరియు గ్రామసభ కార్యక్రమంలో బీర్‌పూర్ తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్, సంబంధిత వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు మరియు స్థానిక ప్రజాప్రతినిధులతో పాటు రైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ఉత్తర తెలంగాణలో ఆదర్శ నగరంగా రామగుండం అభివృద్ధి

- ప్రజల సహకారంతో సమగ్ర అభివృద్ధికి కృషి
- ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్

**గోదావరిఖని ,జూన్ 4 ,(ప్రజా తీర్పు)**

రామగుండం ప్రాంతాన్ని ఉత్తర తెలంగాణలోనే ఆదర్శవంతమైన, అద్భుతమైన నగరంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ అన్నారు. పట్టణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా గురువారం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 57వ డివిజన్‌లో ఆయన విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీల్లో తిరుగుతూ స్థానిక ప్రజలను కలుసుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక సదుపాయాల సమస్యలు, పారిశుధ్యం, డ్రైనేజీ, రహదారుల నిర్వహణ తదితర అంశాలపై స్థానికులతో చర్చించి అధికారులకు తగిన సూచనలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రామగుండం ప్రాంత సమగ్ర అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని పేర్కొన్నారు. పట్టణాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా ఉంచేందుకు ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. రోడ్లపై చెత్త వేయకుండా, డ్రైనేజీల్లో వ్యర్థాలను పారవేయకుండా ప్రజలు సహకరించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తూ రామగుండం ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ మెరుగైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి చేపడుతున్న చర్యలను స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.



## శ్రామిక ప్రజల హక్కులకై పోరాడుదాం.. సీతంపల్లిలో కార్మిక కర్షక సదస్సు

**మంథని ముత్తారం, జూన్ 04 (ప్రజాతీర్పు)**

ముత్తారం మండలం సీతంపల్లి గ్రామంలో సిఐటియు, రైతు వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో "కార్మిక కర్షక స్థితిగతులు" అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ.. గ్రామాల్లో రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని అన్నారు. వ్యవసాయంలో యంత్రాల వినియోగం పెరగడంతో కూలీలకు పనులు దొరకక, వారు వ్యవసాయేతర కార్మికులుగా మారి ఇతర ప్రాంతాలకు వలస వెళ్తున్నారని పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకం స్థానంలో జిరాంజి రావడం వల్ల కూలీలు ఉపాధి హామీ పనులకు వెళ్లేందుకు ఆసక్తి చూపడం లేదని తెలిపారు. రైతాంగానికి గిట్టుబాటు ధరలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. డిస్కమ్‌ల పేరుతో రైతుల వ్యవసాయ బోర్లకు మీటర్లు అమర్చి రైతులపై అదనపు భారాలు మోపే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, పెన్షన్ మరియు ప్రమాద బీమా సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఇండ్ల కృష్ణవేణి, మాజీ ఉప సర్పంచ్ ఓదెలు, కార్మిక సంఘం నాయకులు ఇందారపు ఎల్లయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్, హమాలి కార్మిక సంఘం నాయకులు మల్లన్న, బుచ్చన్న, రమేష్, అలాగే వ్యవసాయ కార్మికులు దుర్గయ్య, కొమురయ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## అంతర్జాతీయ క్రికెట్‌కు శ్రీకర్ భరత్ గుడ్‌బై

### 32 ఏండ్లకే రిటైర్మెంట్ ఇచ్చిన ఏపీ కికెటర్

భారత వికెట్ కీపర్ బ్యాటర్, ఏపీ క్రికెటర్ కోన శ్రీకర్ భరత్ 32 ఏండ్ల వయసులోనే అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. అన్ని ఫార్మాట నుంచి తప్పుకుంటున్నట్లు గురువారం సోషల్ మీడియా పోస్టు ద్వారా వెల్లడించాడు. రిషబ్ పంత్ అందుబాటులో లేని సమయంలో కేఎస్ భరత్ టెస్టు జట్టులోకి వచ్చాడు. 2023లో ఆస్ట్రేలియాతో జరిగిన బోర్డర్–గవాస్కర్ ట్రోఫీతో అరంగేట్రం చేశాడు. తన కెరీర్‌లో ఏడు టెస్టులు మ్యాచ్‌లు ఆడిన భరత్.. బ్యాటింగ్‌లో ఆశించిన స్థాయిలో రాణించలేకపోయాడు. కేవలం 221 పరుగులు మాత్రమే సాధించాడు. దేశవాళీ క్రికెట్‌లో ఆంధ్ర జట్టు తరఫున సుదీర్ఘ కాలం పాటు స్థిరమైన ప్రదర్శన ఇచ్చిన భరత్.. 113 ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌ల్లో 6102 రన్స్ చేశాడు. ఐపీఎల్‌లో పది మ్యాచ్‌లు ఆడాడు. దేశం తరఫున ఆడటం తన జీవితంలో దక్కిన అత్యంత గొప్ప గౌరవంగా భావిస్తున్నానని పేర్కొన్న భరత్ ఈ ప్రయాణంలో తనకు అండగా నిలిచిన బీసీసీఐ, ఆంధ్ర క్రికెట్ సంఘం, తన కెప్టెన్లు కోహ్లీ, రోహిత్, కోచ్ రాహుల్ ద్రవిడ్‌కు ధన్యవాదాలు తెలిపాడు.



## గద్దలపల్లిలో ఆకట్టుకున్న చిరుతల రామాయణం కళారూపం

**మంథని, జూన్-04(ప్రజాతీర్పు)**

మంథని మండలం గద్దలపల్లి (ధర్మారం) గ్రామంలో మే 31 నుంచి నిర్వహిస్తున్న చిరుతల రామాయణం కార్యక్రమం గ్రామ ప్రజలను విశేషంగా ఆకట్టుకుంటోంది. తెలంగాణ జానపద కళా సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఈ కళారూపంలో పలువురు కళాకారులు తమ ప్రతిభను ప్రదర్శిస్తున్నారు. ఈ సందర్భంగా గొల్లపల్లి తిరుపతి తాటకి, జనక మహారాజు, గుహుడు పాత్రల్లో ప్రత్యేకంగా నటించి ప్రేక్షకులను మంత్రముగ్ధుల్ని చేశాడు. ఆయా పాత్రలకు తగిన విధంగా పద్యాలు, సంభాషణలు చెబుతూ తనదైన నటన శైలితో అందరినీ ఆకట్టుకున్నాడు. ముఖ్యంగా పాత్రల భావ వ్యక్తీకరణ, వేదికపై హావభావాలు, పద్యాల పఠనం ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నాయి. అలాగే జయశంకర్ భూపాలపల్లి జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి పొందిన తాడిచెర్లకు చెందిన కనుకుల రాకేశ్ సరళ పాత్రలో తనదైన శైలిలో నటన ప్రదర్శించి ప్రేక్షకుల అభినందనలు అందుకున్నాడు. కార్యక్రమంలో భార్య స్వరూప, కోడుకు కోడలు రాజు–కోమలత, అల్లుడు బిడ్డ నాంపల్లి కుమారస్వామి- లాస్య ప్రత్యేకంగా అభినందించారు. గ్రామంలో జరుగుతున్న చిరుతల రామాయణం కార్యక్రమాన్ని పెద్ద సంఖ్యలో ప్రజలు వీక్షిస్తూ తెలంగాణ జానపద కళారూపాలకు మద్దతు తెలుపుతున్నారు.

# సామాజిక ఉద్యమ కారుడు గజెల్లి వెంకటయ్యకు ఘనంగా ఆత్మీయుల సన్మానం

**(దండే భూమన్న ప్రజా తీర్పు మంచిర్యాల జిల్లా ప్రతినిధి) జూన్ 04**



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా మంచిర్యాల జిల్లా కేంద్రంలోని 51 వ డివిజన్ లక్ష్మి నగర్ కాలనీ నివాసి అయిన సామాజిక తెలంగాణ ఉద్యమకారుడు , సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షునిగా , బీసీ సంఘాల నాయకుడిగా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా నిరు పేదలకు, వయోవృద్ధులకు, వికలాంగులకు మరియు అంధులకు అనాథ ఆశ్రమాలలో అన్న వితరణ , వస్త్ర వితరణ లాంటి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించి అనాధులను ఆదుకున్న ఒక గొప్ప సేవా నిరతుడైన గజెల్లి వెంకటయ్య ను అతని ఆత్మీయ మిత్రులు , సింగరేణి విశ్రాంత ఉద్యోగులు మంచిర్యాల జిల్లా కేంద్రంలో అతనికి పూల బొకే అందజేసి శాలువాతో ఘనంగా ఆత్మీయ సన్మానం చేశారు. ఈ సందర్భంగా అతని మిత్రులు మాట్లాడుతూ గజెల్లి వెంకటయ్య రాజకీయాలకు అతీతంగా 2001 నుండి 2014 వరకు బెల్లంపల్లి లో తెలంగాణ పోల్టికల్ జీూజ కన్వీనర్ గా 29 కుల సంఘాలకు అధ్యక్షునిగా , సీమాంధ్ర వలస పెట్టుబడి దారుల విధానాలకు , తెలంగాణ పై సీమాంధ్రుల వివక్షకు వ్యతిరేకంగా , ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం పోలీసుల అరెస్ట్ లకు , పోలీస్ కేసు లకు అదరక బెదరక భయపడకుండా ఎన్నో పోరాటాలు చేసిన ఉద్యమ నాయకుడిగా , సింగరేణి విశ్రాంత ఉద్యోగుల హక్కుల కొరకు , సహారా బాధితులకు అండగా పోరాటాలు చేస్తున్న నాయకుడిగా వెంకన్న చేస్తున్న సేవలను ఈ సందర్భంగా వారు కొనియాడారు. వెంకన్న ఇదే విధంగా సామాజిక సేవ కార్యక్రమాలు చేపట్టాలని , సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం సామాజిక తెలంగాణ సాధన కోసం పోరాడాలని ఈ సందర్భంగా కోరినారు . ఈ సందర్భంగా సన్మాన గ్రహీత గజెల్లి వెంకటయ్య మాట్లాడుతూ నా ఆత్మీయ మిత్రులు , సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు తదితరులు ఆత్మీయ సన్మానం చేయడం పట్ల సంతోషం , ఆనందం వ్యక్తం చేశారు. నేను చేస్తున్న సేవ కార్యక్రమాలు గుర్తించి నాకు సన్మానం చేసిన ఆత్మీయులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నిచ్చకోళ్ల అంజయ్య , జిమ్ నిర్వాహకుడు జెట్టి మురహరి రావు , పులి కృష్ణ , పి నారాయణ , ఎస్ రమేష్ , రసకట్ల రాజయ్య , ఏ కొమురయ్య , కస్తూరి సూర్యం , ఏ గంగయ్య , రామ్ లాల్ తదితరులు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా జై తెలంగాణ అని జోహార్ తెలంగాణ అమర వీరులకు అని సింగరేణి విశ్రాంత ఉద్యోగుల ఐక్యత వర్ధిలాలి అని పోరాడుదాం సామాజిక తెలంగాణ కోసం అని పెద్ద పెట్టున నినాదాలు చేశారు.



## ఇంజనీరింగ్ విద్యార్థులకు నిపుణుల దిశా నిర్దేశం

**హుస్నాబాద్ జూన్ 04 ప్రజా తీర్పు**

శాతవాహన విశ్వవిద్యాలయం, కరీంనగర్ పరిధిలోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ (యూసీఈ), హుస్నాబాద్‌లో 2026 జూన్ 4న యువత భవిష్యత్తును తీర్చిదిద్దడం అనే అంశంపై ప్రేరణాత్మక నిపుణుల ఉపన్యాస కార్యక్రమం నిర్వహించారు. ఇంజినీరింగ్ విద్యలో దూరదృష్టి, సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు మరియు ప్రపంచ స్థాయి అవకాశాల ప్రాముఖ్యత గురించి విద్యార్థులు, అధ్యాపకులను ఉద్దేశించి ప్రసంగించారు. వేగంగా మారుతున్న ప్రపంచంలో విజయాన్ని సాధించాలంటే సాంకేతిక నైపుణ్యాలు, కమ్యూనికేషన్ సామర్థ్యాలు మరియు నిరంతర అభ్యాస దృక్పథాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, హుస్నాబాద్ ప్రిన్సిపాల్ డా. కె. తిరుపతి రెడ్డి , అధ్యాపకులు మరియు సిబ్బంది పాల్గొన్నారు. శాతవాహన విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ యు. ఉమేష్ కుమార్ , రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి. సతీష్ కుమార్ కార్యక్రమాన్ని అభినందించి, కళాశాల చేపట్టిన ఈ వినూత్న కార్యక్రమాన్ని ప్రశంసించారు. ఈ సందర్భంగా ఉన్నత విద్యాసంస్థలు యువత ప్రతిభను వెలికితీయడంలో, వారిని ప్రపంచ స్థాయి సవాళ్లను ఎదుర్కొనేలా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తాయని ప్రముఖులు పేర్కొన్నారు. విద్యా రంగాన్ని పరిశ్రమలు మరియు అంతర్జాతీయ అవకాశాలతో అనుసంధానించే ఇటువంటి నిపుణుల ఉపన్యాసాలు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని, ముఖ్య వక్తతో ప్రత్యక్షంగా సంభాషిస్తూ తమ కెరీర్ ప్రణాళికలు, వృత్తిపరమైన అభివృద్ధి మరియు ఇంజినీరింగ్, సాంకేతిక రంగాల్లో ఉన్న అవకాశాల గురించి విలువైన అవగాహన పొందారు. చివరగా కృతజ్ఞతలతో కార్యక్రమం ముగిసింది. నాణ్యమైన విద్య, నిపుణుల మార్గదర్శకత్వం ద్వారా విద్యార్థులను శక్తివంతం చేసి వారి భవిష్యత్తును మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు కళాశాల కట్టుబడి ఉందని నిర్వాహకులు తెలిపారు.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020